## వ్యాయామాలతో శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం





# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 19 మే, 2026 | పేజీలు :06


## ఆధ్యాత్మికత ఉట్టిపడేలా పుష్కర ఏర్పాట్లు

**ఈనెల 21 నుండి జూన్ 1 వరకు సరస్వతి అంత్య పుష్కరాలు✻యుద్ధ ప్రాతిపదికన పుష్కరాల పనులను వేగవంతం✻భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి✻ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**ప్రజాపక్షం/భూపాలపల్లి/కాళేశ్వరం:**సరస్వతి అంత్య పుష్కరాల్లో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కాళేశ్వరం వద్ద మే 21 నుండి జూన్ 1 వరకు నిర్వహించనున్న సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పి సిరిశెట్టి సంకీర్త్‌తో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధాన ఘాట్‌ను పరిశీలించిన కలెక్టర్ భక్తుల సౌకర్యార్థం గోదావరి నదిలో క్వయర్ మ్యాట్ ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య పనులను వేగవంతం చేసి పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భక్తులు సమాచారం తెలుసుకునేలా తగిన సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం హెలిప్యాడ్‌ను పరిశీలించి, హెలిప్యాడ్ చుట్టూ బ్యారికేడ్లు ఏర్పాటు చేయడం, నీరు చల్లడం, ప్రధాన ఘాట్ నుండి సరస్వతి ఘాట్ వరకు ఏర్పాటు చేసిన తాత్కాలిక రహదారిపై నిరంతరం నీటిని చల్లుతూ ఉండాలని ఆదేశించారు. అలాగే హెలిప్యాడ్ వద్ద పెయింటింగ్, రోడ్డు మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. సరస్వతి ఘాట్‌ను పరిశీలించి భక్తులు బట్టలు మార్చుకునే గదులు, షవర్ ట్యాప్స్ వంటి సదుపాయాలను పరిశీలించారు. గోదావరి నదిలో నీటి మట్టాన్ని పరిశీలించి, భద్రతా చర్యలల్లో భక్తులు నదిలోకి వెళ్లకుండా ప్రతి 50 మీటర్లకు బ్యారికేడ్లు ఏర్పాటు చేసి, గజ ఈతగాళ్లను నియమించాలని సూచించారు. ఘాట్ మెట్లపై వేసిన అచ్చుల డిజైన్లకు రంగులు వేయాలని, సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాటు చేస్తున్న సదుపాయాలను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే స్టాల్స్ ఏర్పాటు చేయుచున్న ప్రాంతాన్ని, టెంట్ సిటీ ప్రాంతాన్ని కూడా పరిశీలించారు. మ్యూజియాన్ని పరిశీలించిన కలెక్టర్ సమయం తక్కువగా ఉన్నందున ముఖ్యమైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి విగ్రహం వద్ద పూర్తి సమాచారాన్ని ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ లు హరికృష్ణ, రవీందర్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతి రాజ్, విద్యుత్తు, పంచాయతి రాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ ప్రత్యేక మెంబర్‌షిప్ డ్రైవ్

### జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ప్రజాపక్షం/ములుగు:**తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తెలంగాణ చైర్మన్ శివ్ ప్రతాప్ శుక్లా ఆదేశాల మేరకు ములుగు జిల్లాలో ప్రత్యేక మెంబర్ షిప్ డ్రైవ్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ స సహదేవరావు తన ఛాంబర్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 1వ తేదీ నుండి మే 31వ తేదీ వరకు జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులు, సేవా గుణం కలిగిన ప్రతి ఒక్కరూ రెడ్‌క్రాస్‌లో సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో రెడ్‌క్రాస్ సంస్థ ప్రజలకు అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఇండియన్ రెడ్‌క్రాస్ స్పెషల్ మెంబర్‌షిప్ డ్రైవ్ కోసం డేటా కేంద్రాన్ని జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవనంలో ఏర్పాటు చేయడం జరిగిందని, సభ్యత్వ వివరాల కొరకు కోశాధికారి, స్పెషల్ డ్రైవ్ ఇన్‌చార్జి శిరుప సతీష్ కుమార్‌ను 9948427050 నెంబర్‌లో లేదా ప్రధాన కార్యదర్శి చుంచు రమేష్‌ను 9394 7746 44లో సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావు, అడ్మినిస్ట్రేటివ్ అధికారి అల్లం రాజ్‌కుమార్, బాసాని రామమూర్తి, మాడిశెట్టి దేవేందర్, ఎనగందుల శంకర్, గైని సతీష్, తదితరులు సభ్యత్వం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ వైస్ ప్రెసిడెంట్ అడిషనల్ కలెక్టర్ సంపత్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుంచు రమేష్, కోశాధికారి శిరుప సతీష్ కుమార్, పాలకమండలి సభ్యులు కొట్టె రాజిరెడ్డి, సభ్యులు ఏళ్ల మధుసూదన్, పిట్టల మధు, రెడ్‌క్రాస్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులుగా గుర్తిస్తూ కనీస వేతన చట్టం అమలు

**వరంగల్ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు చింతకింది కుమారస్వామి**



**ప్రజాపక్షం / వరంగల్ :** గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందిని కార్మికులుగా గుర్తిస్తూ కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి అని వరంగల్ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు చింతకింది కుమారస్వామి అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో ఆన్ లైన్ పారిశుద్ధ్య సిబ్బందిగా (ఎంపిడబ్ల్యూ) పనిచేస్తున్న వారికి కేవలం 9,500 మాత్రమే గౌరవ వేతనం ఇస్తూ, ఆఫ్ లైన్ వారికి రూ. 5000 నుంచి రూ.7000 లోపు మాత్రమే ఇస్తున్నారని ఈ వేతనాలు ఏ మూలకు సరిపోవడం లేదని, ఇకనుంచైనా రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందిని కార్మికులుగా గుర్తిస్తూ కార్మిక చట్టాలను అమలు చేయాలని కార్మిక చట్టాల ప్రకారం మినిమం వేజెస్‌ని వర్తింప చేయాలని కోరుతూ వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవోకు, లేబర్ కమిషనర్ కార్యాలయ అధికారికిఎఐటియుసి అనుబంధ గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది సంఘం సోమవారం వినతి పత్రాలు అందజేశారు. వరంగల్ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామితో కలిసి సంఘం నాయకుల ఆధ్వర్యంలో అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఈ వేతనాలు ఏ మూలకు సరిపోవడంలేదని విధినిర్వహణలో ఏదైనా ప్రమాదం జరిగినా ప్రభుత్వం నుండి వైద్య ఖర్చులు గాని విశ్రాంతి సెలవులు గాని విశ్రాంతి సమయంలో జీతాలు ఇవ్వడం కానీ జరగకపోవడం వలన పారిశుధ్య సిబ్బంది అప్పుల ఊబిలోకి దిగబడవలసిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. పండుగల సమయంలో జాతర్ల సమయంలో అదనపు శ్రమ చేస్తున్నప్పటికీ గ్రామ పంచాయతీల ద్వారా అదనపు వేతనం అందడం లేదన్నారు . కొన్ని గ్రామపంచాయతీలో ఆదివారం కూడా సెలవు ఇవ్వడం లే దన్నారు. మండల కేంద్రమైన నల్లబెల్లి గ్రామపంచాయతీ లో ఇద్దరు ఆన్లైన్ కార్మికులకు తీర్మానం లేదనే పేరుతో 7వే ల రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. గ్రామపంచాయతీలలో నెలల తరబడి ఈ వేతనాలు కూడా అందడం లేదన్నారు. ఇకనుండైనా గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు గా గుర్తిస్తూ మినిమం వేజెస్ ప్రకారం ఇరవై ఒక్కవేల రూపాయల జీతాన్ని అందించాలని అదనపు పనులకు అదనపు వేతనాలు ఇవ్వాలని ప్రమాదాలు జరిగిన యెడల విశ్రాంతి సమయంలో జీతాలు చెల్లించేలాగా దానికి అవసరమైన వైద్య ఖర్చులు గ్రామపంచాయతీలు లేదా రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు చట్టపరమైన రక్షణ కల్పించడానికి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయవలసిందిగా వరంగల్ జిల్లా కలెక్టర్ , లేబర్ కమిషనర్ లకు మెమోరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జన్ను సుదర్శన్ , కొత్తపల్లి సదయ్య, యశోద, స్వప్న, సునీత, సాంబయ్య, లోనే లింగయ్య, భద్రయ్య , రమా, సాంబయ్య, దిలీప్, కనకం కోర్నేలు పాల్గొన్నారు

## పిహెచ్‌సికి పల్లె డాక్టర్లే దిక్కా....?

### సమస్యల వలయంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం




**ప్రజాపక్షం / వేలేరు :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదప్రజలకు వైద్యసేవలు అందించాలనే ఉద్దేశంతోనే ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు పల్లె ప్రజలకు కూడా వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతోనే పల్లె దావఖానాలను ఏర్పాటు చేయగా హనుమకొండ జిల్లా వేలేరు మండలంలో 14 గ్రామాలకు 3 పల్లె దావఖానాలను ఏర్పాటు చేయగా అందులో ఎర్రబెల్లి,పీచర,మల్లికుదుర్ల గ్రామాలు ఉండగా ఎర్రబెల్లి,పీచర గ్రామాలకు మాత్రమే పల్లె డాక్టర్లను కెటాయించగా వేలేరు మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోని రెగ్యులర్ డాక్టర్ మేఘన ప్రసూతి సెలవులకు వెల్లగా డాక్టర్ నవీన్‌కుమార్,డాక్టర్ వైశాలి వంతుల వారిగా సెరి మూడు రోజులుగా పిహెచ్‌సిలో వైద్య సేవలు అందించగా శనివారం వరకు డాక్టర్ మేఘన ప్రసూతి సెలవులు పూర్తికాగా అదేరోజు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారివద్ద జైనింగ్ రిపోర్టు ఇవ్వగా సోమవారం వేలేరు పిహెచ్‌సిలో విధులకు హాజరు కావలసిన డా,మేఘనవిధులకు హాజరు కాకపోవడంలోని ఆంతర్యమేమిటని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు...

**ఎల్‌టి లేక విలువైన కిట్లు తుప్పు పట్టినట్లేనా..!**

వేలేరు మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఎల్‌టిని డిప్యుటేషన్ మీద పంపించగా రక్తము,మూత్రము,మలేరియా,టిబి,లాంటి పరీక్షలు అందుబాటులో లేకపోడవంతో ప్రైవేట్ హాస్పిటల్‌లను ఆశ్రయించడం వలన ఆర్థికంగా నష్టపోతున్నామని పలువులు చర్చించుకుంటున్నారు.ఇటీవలే సోడశపల్లిలో ఉపాధిహామీ కూలీ మరణించిన సంగతి విధితమైనప్పటికీ అధికారులలో చలనం లేదని మండలంలో బాహాటంగానే చర్చ జరుగుతోంది.

**సమస్యల వలయంలో పిహెచ్‌సి...**

వేలేరు మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రెగ్యులర్ డాక్టర్ కొరత ఉండండతో పేషెంట్లకు పల్లె డాక్టర్లు పల్లెల్లో ,పిహెచ్‌సిలో వైద్యసేవలు సకాలంలో అందడం లేదనే విమర్శలు ఉన్నప్పటికీ,పలువురు విద్యార్థులు ఉన్నత చదువులకు మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్ కోసం పిహెచ్‌సి చుట్టూ ప్రదక్షిణలు చేయడమేకాకుండా ఎల్‌టి లేకపోవడంతో వివిధ రకాల పరీక్షలకు ప్రైవేట్ హాస్పిటల్ ఆశ్రయించడం వలన ఆర్థికంగా నష్టపోవలసి వస్తోందని మండలప్రజలు బాహాటంగానే చర్చించుకోవడం జరుతున్న సంధర్భంగా వేలేరు పిహెచ్‌సిని జిల్లా వైద్యరోగ్యశాఖఅధికారులు నామమాత్రపు తనిఖీలతో కాలయాపన చేస్తున్నారే తప్పా పిహెచ్‌సిలోని పలుసమస్యలు పరిష్కరించడంలో పూర్తి విఫలమయ్యారు.

# ఆశాలకు 18,000 వేల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి

సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ హనుమకొండ జిల్లా కమిటీ ఆ ధ్వర్యంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేం దర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి సోమవారం స మస్యలతో కూడిన వినతి పత్రాలను అందజేశారు... సి ఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడు తూ ఆశా వర్కర్లకు ప్రతి నెల 1వ తేదీన పారితోషికాలు వచ్చే విధంగా చూడాలని, రూ.18,000 ల ఫిక్సిడ్ వే తనం, ఇతర సమస్యలు పరిష్కరించాలని ఆయన డి మాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో సుమారు 28 వే ల మంది ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాల నుండి పే ద ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నారు. నేటికి వీరికి ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం గ్యారెంటీ ఫిక్సిడ్ వేతనం కూడా ఇప్పటివరకు ప్రభుత్వం నిర్ణయం చేయలేదు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం 2023 సెప్టెం బర్ 25 నుండి అక్టోబర్ 9 వరకు 15 రోజులు రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చింది. అనంతరం వచ్చిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటింది. ఈ కాలంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చింది. అయినా నేటికి వేతనాలు పెంచలేదు. 50 లక్షల ఇన్సూరెన్స్, 50వేల మట్టి ఖర్చులు, రిటైర్మెంట్ బెని ఫిట్స్ తదితర హామీలు ఇచ్చినా, ఇంకా అమలు చేయటం లేదు. పి.ఆర్.సి.ఎరియర్స్, లెప్రసీ, పల్సపో లియో, ఎలక్షన్ డ్యూటీ డబ్బులు సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్నాయనీ వారికి తక్షణమే చెల్లించా లని ఆయన డిమాండ్ చేశారు.నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, కడియం శ్రీహరిలు మాట్లా డుతూ ఆశాల సమస్యలను తప్పకుండా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చుంచు రాజేశ్వరి, యాకూబీ, భైరీ శోభ, సిహెచ్ శ్రీవాణి ఈసంపల్లి శోభ,బండి లీల,గడమళ్ళ పద్మ,శోభలు పాల్గొన్నారు..

# ఉర్స్ జాగీర్‌లో వక్ఫ్ భూముల్లో అక్రమ నిర్మాణాలు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**ఖిలా వరంగల్ మండల పరిధిలోని ఉర్స్ జాగీర్ గ్రామంలో వక్ఫ్ భూములపై అక్రమ నిర్మాణాలు, అక్ర మణలు కొనసాగుతున్నాయంటూ మిల్స్ కాలనీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు నమోద య్యింది. ఈ వ్యవహారం స్థానిక ప్రజల్లో ముఖ్యంగా ముస్లిం మైనార్టీ వర్గాల్లో తీవ్ర ఆందోళనకు దారి తీసింది. వివరాల్లోకి వెళితే హజ్రత్ జిందా బిక్షన్ దర్వేష్ దర్గా, మస్జిద్‌కు చెందిన సర్వే నెంబర్లు 273, 274, 275, 276లో సుమారు 17 ఎక రాలు 5 గుంటల భూమి అధికారికంగా వక్ఫ్ ఆస్తిగా గెజిట్‌లో నమోదై ఉన్నట్లు తెలి పారు. అయితే కొందరు వ్యక్తులు ఆ భూము లను అక్రమంగా ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడమే కాకుండా వెంచర్లుగా మార్చి విక్రయాలు జరిపినట్లు ఆరోపణలు వెల్లువె త్తుతున్నాయి. ఇంకా సర్వే నెంబర్లలో మార్పులు చేసి రిజిస్ట్రేషన్లు నిర్వహించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ అంశాన్ని రెవెన్యూ శాఖతో పాటు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, సంబంధిత భూములు వక్ఫ్ బోర్డు ఆస్తులేనని పత్రాల ఆధారంగా నిర్ధా రణ అయినట్లు సమాచారం. ప్రస్తుతం ఆ భూములపై సెల్‌ఫోన్ టవర్‌తో పాటు పలు అక్రమ నిర్మాణాలు టవర్ ద్వారా వచ్చే నెల వారీ ఆదాయాన్ని దర్గా అభివృద్ధి, నిర్వహ ణకు కేటాయించాలని, లేకపోతే టవర్‌ను వెంటనే తొలగించాలని మైనార్టీ సోదరులు డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఇప్పటికే సంబంధిత అధికారులకు సమాచారం అందినట్లు తెలిసింది. అక్రమ నిర్మాణాలను నిలిపివేయడం అనుమతులను రద్దు చేయడం, వక్ఫ్ చట్టం 1995 సెక్షన్ 52 ఏ కింద కేసులు నమోదు చేయాలని సూచించి నట్లు సమాచారం. వక్ఫ్‌బోర్డు ఇన్స్పెక్టర్ మహమ్మద్ రియాజ్ ఆధ్వర్యంలో స్థానికులు మహ్మద్ అలీ, మహమ్మద్ రఫీక్, మహ్మద్ జైనులాబిదీన్, కాంగ్రెస్ సీనియర్ నాయ కుడు మహమ్మద్ అమీర్, మహమ్మద్ అలీ పాషా ఖాద్రీ, మొహమ్మద్ రియాజ్ అబ్దుల్ రెహమాన్, యూసుఫ్ బేగ్ మీడియా సమ క్షంలో మాట్లాడుతూ కొందరు వ్యక్తులు వక్ఫ్ భూమిలో అక్రమంగా ప్రవేశించి నిర్మా ణాలకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్ ఆస్తులను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంటూ అధికారులు తక్ష ణమే జోక్యం చేసుకొని అక్రమణలను తొలగిం చాలని స్థానిక ప్రజలు, మైనార్టీ సోదరులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# జనగణన–2027లో కచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యం



**ప్రజాపక్షం/హనుమకొండ :** జనగణన–2027 ప్రక్రి యను పారదర్శకంగా, ఖచ్చితత్వంతో నిర్వహించాలని రాష్ట్ర జనగణన డైరెక్టర్ భారతి హోలికెరీ సూచించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పా యితో కలిసి హనుమకొండలోని ఎక్సైజ్ కాలనీ ప్రాంతంలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న హౌస్ లిస్టింగ్, డిజిటల్ మ్యాపింగ్, గృహాల నమోదు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీ లించారు.ఈ సందర్భంగా ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు ఇంటింటికి వెళ్లి సేకరిస్తున్న వివరాలను సమీక్షించారు. కుటుంబ సభ్యుల వివరాలు, నివాస గృహాల సమాచారం, ప్రాంతాల వారీ నమోదు విధానం, డిజిటల్ పరికరాల విని యోగం తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఏ ప్రాంతానికి చెందిన సమా చారం ఆ ప్రాంతానికి సంబంధించిన కుటుంబాల ఆధా రంగా ఖచ్చితంగా నమోదు కావాలని పేర్కొన్నారు.జనగణ నలో నమోదు చేసే ప్రతి సమాచారం దేశ ప్రణాళికా రూప కల్పనకు కీలకమని తెలిపారు. అందువల్ల వివరాల నమోదు సమయంలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకో కుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ పూర్తి సమాచారం సేక రించాలని ఎన్యూమరేటర్లకు సూచించారు.ప్రతి కుటుంబా నికి సంబంధించిన వివరాలు సమగ్రంగా నమోదు కావా లని, ఎలాంటి పొరపాట్లు లేదా సమాచార లోపాలు చోటు చేసుకోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.జనగణన ప్రక్రియ విజయవంతానికి ప్రజల సహకారం కూడా అత్యంత అవసరమని పేర్కొ న్నారు.హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ జిల్లాలో జనగణన ప్రక్రియను సమర్థవం తంగా నిర్వహించేందుకు నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తు న్నామని తెలిపారు. సిబ్బందికి క్షేత్రస్థాయిలో శిక్షణ అందిస్తూ డిజిటల్ మ్యాపింగ్, గృహాల నమోదు ప్రక్రియను పారదర్శకంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఓ సత్యనారాయణ రెడ్డి, హనుమకొండ ఎమ్మార్వో రవీందర్ రెడ్డి, మున్సిపల్ అధికారులు బిర్రు శ్రీను, జనగణన విభాగ సిబ్బంది, ఎన్యూమరేటర్లు, సూప ర్‌వైజర్లు పాల్గొన్నారు.

# జనగణనలో సమగ్ర వివరాల నమోదు

**ప్రజాపక్షం/హనుమకొండ:** జనగణనలో ప్రతి కుటుంబం యొక్క సమగ్ర వివరాలు , కుటుంబ వాస్తవ పరిస్థితులను ఎన్యుమరేటర్లు నమోదు చేసే విధంగా చేయాలని రాష్ట్ర జనగణన డైరెక్టర్ భారతి హోళీకెరి అధికారులకు సూచిం చారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో హనుమకొండ, వరంగల్ జిల్లాలో చేపట్టిన జనగణన పురోగతిపై జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్లు ఎన్.రవి, వై.వి. గణేష్,, సంధ్యారాణి, డిఆర్ఓలు, ఆర్డీ వోలు, తహసిల్దార్లు , ప్రణాళిక విభాగం అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ వరంగల్ జిల్లాలకు సంబంధించి మండ లాల వారిగా జనగణనకు సంబంధించిన పురోగతిని చార్జ్ అధికారులుగా ఉన్న తహసీల్దార్లను రాష్ట్ర జనగణన డైరె క్టర్ భారతి హోళీకెరి అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర జనగణన డైరెక్టర్ భారతి హోళీకెరి మాట్లా డుతూ ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు జనగణన పై అవ గాహన కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు. జన గణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. జనగణన ప్రతి 10 సంవత్సరాలకు పెద్ద ఎత్తున చేస్తుంటారని, ఒక్కసారి చేసే జనగణన 10 సంవ త్సరాలకు ఉపయోగపడుతుందన్నారు. కాబట్టి జన గణ న కార్యక్రమాన్ని సీరియస్ గా తీసుకొని ప్రతి కుటుంబం వివరాలను నమోదు చేయాలన్నారు. ప్రభుత్వాలు ఏ పాల సీ తీసుకురావాలన్నా జనగణన డేటా అనేది ఎంతో ముఖ్య మన్నారు. ప్రజాస్వామ్యంలో రాష్ట్ర, దేశ అభివృద్ధికి తప్ప నిసరిగా జన గణన డేటా అవసరమన్నారు. 16 సంవత్స రాల తర్వాత చేపడుతున్న జనగణన కాబట్టి గ్రామాలు, పట్టణాల్లో జనాభాతో పాటు నివాస గృహాల సంఖ్య పెరి గిందని, చాలా మార్పులు వచ్చాయన్నారు. జూన్ 19 ఆఖరి గడువు అని పేర్కొన్నారు. ఫేజ్ 1, ఫేజ్ 2లో ఎన్యు మరేటర్లు, సూపర్వైజర్లు డేటా కలెక్ట్ చేస్తారని అన్నారు. బ్లాక్ ల వారీగా డేటా నమోదుకు ఇప్పటికే శిక్షణ ఇచ్చా మని తెలియజేశారు. హెచ్ ఎల్ బి (హౌస్ లిస్టింగ్ బ్లాక్) ల వారిగా జనగణన కోసం ఇప్పటికే మెటీరియల్ అందజే యడం జరిగిందన్నారు. హెచ్ ఎల్ బి మానిటరింగ్ అనేది ఎంతో ముఖ్యమన్నారు. జనగణనలో పాల్గొనే ఎన్యుమరే టర్లకు అత్యవసరంగా వైద్య కారణాల వల్ల సెలవులో వెళితే వారి స్థానంలో రిజర్వ్ లో ఉన్న వారిని కేటాయించాల న్నారు. రిజర్వ్ లో ఉన్న ఎన్యుమరేటర్లకు కూడా జన గణ నకు సంబంధించిన అంశాలపై అవగాహన కార్యక్రమా లను నిర్వహించినట్లు తెలిపారు.హౌస్ లిస్టింగ్ బ్లాక్ ల వారీగా చార్జ్ అధికారులు( తహసీల్దార్లు ) పర్యవేక్షణ చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత మొదటిసారిగా జరుగుతున్న జనగణన అని పేర్కొన్నారు. తెలంగాణలో జరుగుతున్న తొలి జనగణనలో పాల్గొంటు న్నామని, కాబట్టి డేటా సమగ్రంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో 14 మండ లాలు ఉన్నాయని, ఇందులో 2 మండలాలు పూర్తిగా అర్బన్ ప్రాంతంలో ఉన్నాయని తెలిపారు. ఎన్యుమరే టర్లు, సూపర్వైజర్లకు శిక్షణ ఇచ్చామని పేర్కొన్నారు. జన గణనకు సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీని నిర్వహించినట్లు తెలిపారు. హనుమకొండ వరం గల్ జిల్లాల రెవెన్యూ అధికారులు శ్రీనివాస్, విజయలక్ష్మి, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, గణాంక అధికారి , ఇతర అధికారులతో పాటు రెండు జిల్లాలకు సం

18HSP02P : బీరు సీసా, కత్తులతో యువకుడిపై

# క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు శారీరక దృఢత్వానికి దోహదపడతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జిల్లా కేంద్రంలో 99 డేస్ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు ఆధ్వర్యంలో నిర్వ హించిన 5K రన్ భూపాలపల్లి హనుమాన్ టెంపుల్ దగ్గర నుండి కృష్ణా కాలనీ అంబేద్కర్ గ్రౌండ్ వరకు కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సత్యనారా యణ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, క్రీడలు యువతలో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతో పాటు శారీరక దృఢత్వాన్ని, ఆలోచనా శక్తిని పెంపొందించడానికి దోహదపడతాయని అన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఐక్యత, పోటీ తత్వం పెంపొందుతాయని, యువత ప్రతి రోజూ క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ యువత ప్రతిభను ప్రోత్స హించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి , ఆర్డీఓ హరి కృష్ణ, జిల్లా క్రీడల అధికారి రఘు, డీసీసీ అధ్యక్షుడు బట్టు కరుణా కర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

విద్యార్థులు చదువులతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకొని క్రీడల్లో రాణించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ స్టేడి యంలో క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సహకారంతో నిర్వహిస్తున్న సమ్మర్ క్రికెట్ క్రీడల ను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ, విద్యార్థులు త మకు నచ్చిన క్రీడలపై ఆసక్తి పెంచుకొని ఉన్నత స్థాయికి చేరుకు నే విధంగా ఈ సమ్మర్ క్యాంపులు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు బట్టు కరుణాకర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీని వాస్,కౌన్సిలర్లు బొద్దు అశోక్ కో ఆప్షన్ సభ్యులు సజ్జనపు స్వా మి, విద్యార్థులు, యువత, కోచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడులు

**ప్రజాపక్షం/రాయపర్తి:**రైతులు సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడులు పొందవచ్చని సర్పంచ్ రాయిని యాకయ్య తెలి పారు. సోమవారం మండలంలోని కొండూరు గ్రామంలో ప్రొఫె సర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం, వ్యవ సాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు యూరియా, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని అన్నారు. సేంద్రియ పద్ధతిలో వ్యవ సాయం చేస్తే అధిక లాభాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్ర మంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ మానస, ఏఈఓ కావ్య, వ్యవసాయ కళాశాల విద్యార్థులు సహజ, వైష్ణవి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# బీరు సీసా, కత్తులతో యువకుడిపై దాడి

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** బీరు సీసాలతో,కత్తితో దాడి చేసిన ఘటనలో యువకుడితోపాటు యువకుడు కుటుంబ సభ్యులకు గాయాలయ్యాయి. హసన్ పర్తి మండలం వంగపహాడ్ గ్రామంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. హసన్ పర్తి మండలం వంగపహాడ్ లో మూడు రోజులుగా వీరన్న ఉత్సవాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఆదివారం రాత్రి గ్రామానికి చెందిన ఋషికేషను పై అదే ప్రాంతానికి చెందిన ఓ పార్టీ యువకుడు రాకేష్ బీర్ సీసా, కత్తులతో దాడి చేశాడు. రాకేష్ తో పాటు మరికొంత మంది యువకులు ఘటనలో పాల్గొ న్నట్లు తెలిసింది.అడ్డువచ్చిన రిషికేష్ తండ్రి కుమారస్వామి, మామ బిక్షపతి పై కూడా దాడి చేయగా స్వల్ప గాయాల య్యాయి. ఈ ఘటనతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకొని పరిస్థితిని సమీక్షిం చారు. కాదా యువకుడికి నగరంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలిం చారు. దాడి చేసిన యువకుడు అతని స్నేహితులు గ్రామంలో ఇంతకుముందు కూడా ఇలాంటి ఘటనలకు పాల్పడినట్లు తెలు స్తుంది.దాడి చేసిన యువకులపై చర్యలు తీసుకోవాలని పోలీసు లకు గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

# సరస్వతి అంత్య పుష్కరాలకు విధులు కేటాయింపు

## కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/భూపాలపల్లి** :సరస్వతి అంత్య పుష్కరాల విధులు కేటాయించిన అధికారులు, సిబ్బంది విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో పుష్కర విధులు కేటాయించిన అధికారులు, సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, ఈ 12 రోజులు చాలా ప్రధానమని అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో గత సంవత్సరం పెద్ద ఎత్తున సరస్వతి పుష్కరాలు జరుపుకున్నామని, ఆవిధంగానే అంత్య పుష్కరాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతిరోజు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికార యంత్రం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రతి అధికారికి కేటాయించిన విధులను బట్టి ఆయా ప్రాంతాల్లో ముందస్తుగా పర్యటించి ఏర్పాట్లు పరిశీలన చేయాలని ఆదేశించారు. గైర్హాజరైన అధికారులకు, సిబ్బందికి మెమోలు జారీ చేయాలని, తగు చర్యలు నిమిత్తం ఆయా శాఖలకు సిఫారసు చేయనున్నట్లు ఆయన స్పష్టంచేశారు. 21వ తేదీ ఉదయం 5:30 గంటలకు పుష్కరాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ప్రతి రోజు స్వామీజిలు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రోటో కాల్ పాటించాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. సమాచారం సమగ్రంగా అందించేందుకు కమాండ్ కంట్రోల్ రూము ఏర్పాటు చేయనున్నామని, అలాగే వాకి టాకీ ద్వారా దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రత్యేక వైద్యులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ 12 రోజులు చాలా ముఖ్యమని ఎలాంటి ఇబ్బందులు రాకుండా సమన్వయంతో పని చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. దేవాలయంలో భక్తులు క్యూలైన్ పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. భక్తులు నదిలోకి వెళ్లకుండా గజ ఈతగాళ్ళతో నాటు పడవల ద్వారా పహారా నిర్వహించనున్నట్లు తెలిపారు. తాత్కాలిక బస్టాండ్ నుంచి ఘాట్స్ వరకు భక్తుల సౌకర్యార్థం ఉచితంగా షటిల్ బస్సులు నడపాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి , డీఆర్వో వసంత కుమారి, జిల్లా వైద్యశాఖ అధికారి సిహెచ్ మధుసూదన్, భూపాలపల్లి, కాటారం ఆర్డీఓలు హరికృష్ణ, రవీందర్ అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వివాదాస్పదంగా ఎస్ఐల బదిలీలు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** బచ్చన్నపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐలు వివాదాస్పదంగా, అవినీతి ఆరోపణల నేపథ్యంలో బదిలీలు కావడం మండలంలో చర్చనీయాంశమైంది. ఇటీవల ఎస్ఐ హమీద్‌పై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెల్లువెత్తడంతో ఆయనను కమిషనరేట్‌కు అటాచ్ చేశారు. గతంలో సంచలనం రేపిన విశ్రాంత ఎంపీడీవో హత్య కేసు సమయంలో పనిచేసిన ఎస్ఐ కూడా బదిలీ కావడం తెలిసిందే. తాజాగా మరో ఎస్ఐ అటాచ్ కావడంతో పోలీస్ వ్యవస్థపై చర్చ సాగుతోంది. మూడు జిల్లాల సరిహద్దుగా ఉన్న పెద్ద మండలమైన బచ్చన్నపేటలో విధులు నిర్వహించడం సవాలుగా మారిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ శ్రీకాంత్ శాంతిభద్రతలు, రాజకీయ ఒత్తిడులు, వివాదాస్పద కేసులు, సివిల్ పంచాయితీలను ఎలా ఎదుర్కొంటారన్న అంశంపై ఆసక్తి నెలకొంది. అక్రమ ఇసుక రవాణా, మద్యం బెల్టు దుకాణాలు, గంజాయి వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో పని



**ప్రజాపక్షం/ధర్మసాగర్/వేలేరు:** ముప్పారం, నారాయణగిరి జంట గ్రామాలలో పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోనే అత్యధికంగా రెండో విడతలో 114ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణి చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని వరంగల్ పార్లమెంట్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ధర్మసాగర్ మండలం ముప్పారం, నారాయణగిరి గ్రామాలలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవనికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముప్పారం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లు ,నారాయణగిరి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, 45లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. అనంతరం ముప్పారం (64), నారాయణగిరి (40) సోమదేవరపల్లి (4) 108 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు, ముప్పారం గ్రామంలో గౌడ, కురుమ కమ్యూనిటీ హాల్లు, నారాయణగిరి గ్రామంలో ముదిరాజ్, మహిళా కమ్యూనిటీ హాళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అండగా నిలుస్తూ సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషితో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. నారాయణగిరి, ముప్పారం గ్రామాలకు రూ.3 కోట్ల చొప్పున అభివృద్ధి పనులు మంజూరు చేసినట్లు తెలిపారు. తన ఎంపీ నిధుల నుంచి సుమారు రూ.3.5 కోట్లను స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కేటాయించినట్లు వెల్లడించారు. గత 20 ఏళ్లలో ఎప్పుడూ లేని విధంగా ఎమ్మెల్యే క డియం శ్రీహరి పాలనలో స్టేషన్ ఘనపూర్ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నా రు. మహిళల సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాటలు వేసిందని, మాజీ ప్రధాని పీ వీ నరసింహా రావు తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ చట్టం వల్లే మహిళలు పాలనలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మహిళల ను ఆర్థికంగా బలోపేతం చేస్తే గ్రామాలు, మ ండలాలు, నియోజకవర్గాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. అసెంబ్లీలో కడియం శ్రీహరిని నిజాయితీ గల నాయకుడిగా సీఎం అభివర్ణించడం గర్వకారణమన్నారు. ఎమ్మెల్యే కృషితో నియోజకవర్గ అభివృద్ధికి రూ.1400 కోట్లు నిధులు అందించినట్లు తె లిపారు. రాష్ట్ర ప్రభుత్వం 60 వేల ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీతో పాటు ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణగిరి సర్పంచ్ పుట్ట రేణుక, ముప్పారం సర్పంచ్ గుంటిపల్లి రేణుక, హౌసింగ్ పీడీ సిధార్థ్ నాయక్, పిఆర్ ఈఈ సైదులు రెడ్డి, పిఆర్ డిఈ శ్రీనివాస్, తహసీల్దార్, ఎంపిడివో, వివిధ గ్రామాల సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సామరస్య వాతావరణంలో బక్రీద్ పండుగ

**ప్రజాపక్షం/హనుమకొండ :** త్వరలో జరిగే బక్రీద్ పండుగను శాంతియుతంగా, పరస్పర గౌరవ భావాలతో నిర్వహించేందుకు సహకరించాలని వరంగల్ సిటీ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సూచించారు. సోమవారం హనుమకొండ కలెక్టరేట్ ఐడిఓసిలో హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహాత్ బాజ్‌పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలతో కలిసి అధికారులు, పీస్ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పండుగ సందర్భంగా చేపట్టాల్సిన శాంతిభద్రతల చర్యలు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీరు, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ నియంత్రణ, ఈద్గాల వద్ద సౌకర్యాల ఏర్పాటుపై వారు సమీక్ష నిర్వహించారు.మసీదులు, ప్రార్థనా స్థలాలు, ఈద్గాల పరిసరాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ వరంగల్, హనుమకొండ నగరాల్లో ప్రతి పండుగను ప్రజలు సామరస్యంతో జరుపుకుంటారని, అదే స్ఫూర్తితో బక్రీద్ పండుగను కూడా ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు. ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించి శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని ఆయన కోరారు.హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్‌పాయి మాట్లాడుతూ పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.బల్దియా ఆధ్వర్యంలో ఈద్గాల వద్ద తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా వంటి మౌలిక సదుపాయాలు నిరంతరాయంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ ద్వారా బలికి ఉపయోగించే పశువులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు త్వరితగతిన జారీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ అఫ్జల్ బియాబాని ఖుస్రో పాషా, డీసీపీలు అంకిత్ కుమార్, ధారా కవిత, అదనపు కలెక్టర్లు రవి, సంధ్యారాణి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు, ఏసీపీలు, ఆర్టీవోలు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, శాంతి కమిటీ అధ్యక్షులు డాక్టర్ అనిస్ సిద్ధిక్వి, సభ్యులు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# 20న దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ప్రజారోగ్య పరిరక్షణ, కెమిస్ట్రీ భవిష్యత్తు కోసం ఈ నెల 20న బుధవారం మెడికల్ షాపులు దేశవ్యాప్తంగా ఒకరోజు బంద్ పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా 12.40 లక్షలకు పైగా మెడికల్ వ్యాపారులు, డిస్ట్రిబ్యూటర్లు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్, డ్రగ్గిస్ట్స్ తెలంగాణ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ కు అనుబంధ సంస్థ అయిన హనుమకొండ జిల్లా కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బుధవారం మెడికల్ షాపులు ఒక రోజు దేశవ్యాప్తంగా బంద్ నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి సమర్పించిన వినతిపత్రంలో ఫార్మసీ రంగాన్ని తీవ్రంగా ప్రభావితంచేస్తున్న కీలక సమస్యలపై పునరావృత్తంగా విజ్ఞప్తులు చేసినప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు ఎటువంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదని సంస్థ పేర్కొంది. దీంతో దేశవ్యాప్తంగా కెమిస్టుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నట్లు తెలిపింది.ఈ ఫార్మసీ ప్లాట్ఫారమ్‌లను నియంత్రణ సడలింపులను దుర్వినియోగం చేస్తున్నాయని సంస్థ ఆరోపించింది. ఏఐ ఆధారిత నకిలీ ప్రిస్క్రిప్షన్ లల ద్వారా యాంటీబయోటిక్స్, అలవాటు చేసే మందులు నియంత్రణ లేకుండా అందుబాటులోకి రావడం వల్ల యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఇది ప్రజారోగ్యంతో రాజీ పడటమేనని పేర్కొంది.ప్రిడేటరీ



ప్రైసింగ్ పెద్ద కార్పొరేట్ సంస్థలు భారీ డిస్కౌంట్ల ద్వారా మార్కెట్ సమతుల్యతను దెబ్బతీస్తున్నాయని పేర్కొన్నాయి. అవసరమైన ఔషధాలపై ప్రభుత్వమే లాభ మార్జిన్లు నిర్ణయించినప్పటికీ, భారీ తగ్గింపులు ఇచ్చి చిన్న కెమిస్టులకు అన్యాయం జరుగుతోందని తెలిపింది. దీంతో గ్రామీణ, పట్టణ, ప్రాంతాల్లో ఉన్న చిన్న మెడికల్ షాపుల మనుగడ ప్రమాదంలో పడుతుందని, చివరికి ప్రజలకు అందుబాటులో ఉండే ఔషధ సరఫరా వ్యవస్థనే దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది.అత్యవసర నోటిఫికేషన్ల ఉపసంహారణలో ఆలస్యం కోవిడ్19 సమయంలో 2020 మార్చి 26న జారీ చేసిన తాత్కాలిక నోటిఫికేషన్ ను ఇప్పటికీ కొనసాగించడం సమంజసం కాదని సంస్థ పేర్కొంది. ఈ నిబంధన వల్ల డ్రగ్ రూల్ 65లోని కఠిన నిబంధనలు బలహీనపడుతున్నాయని, డిజిటల్ ఫ్లాట్ఫారమ్ లు ఈ అవకాశాన్ని వినియోగించుకుని నియంత్రణ నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయని ఆరోపించింది. హెచ్ డి సిడిఎ అధ్యక్షుడు ఆర్. శ్రీనివాస్. ప్రధాన కార్యదర్శి ఎమ్. మధుకర్ రావు, కోశాధికారి పి. శ్రీనివాస్ మాట్లాడుతూ “ఇది కేవలం వ్యాపార సమస్య మాత్రమే కాదు, రోగుల భద్రతకు సంబంధించిన విషయం కూడా, ప్రభుత్వం మే 20 నాటికి ఈ డిమాండ్లపై స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోతే,ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా మేము నిరవధిక ఆందోళనకు దిగాల్సి వస్తుంది అని వారు పత్రికా ప్రకటనలో తెలిపారు.

# బిసి (ఎ) కులాలు మేల్కొనండి

ప్రజాపక్షం / నర్సంపేట : బిసి ఎ కులాలు మేల్కొనాలి తెలంగాణ గంగపుత్ర యువత అధ్యక్షుడు అంబటి సుధాకర్ అన్నారు. తెలంగాణ బిసి ఏ హక్కుల పరిరక్షణ సమితి కోశాధికారి, తెలంగాణ గంగపుత్ర యువత అధ్యక్షులు అంబటి సుధాకర్ బిసి ఎ కులాలను, గంగపుత్రులను జాగృతం చేయడంలో భాగంగా నర్సంపేట గంగపుత్ర సంఘానికి హాజరై నర్సంపేట గంగపుత్ర సంఘం అధ్యక్షులు గుంటి సంజీవ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ గంగపుత్ర జాతీయులు మేల్కోవాల్సిన అవసరం ఉందని అనాదిగా మన కులం నిరాదారాణాకు గురవుతున్నదని ఇప్పటికే ముదిరాజులు మన కులాన్ని ఐజాక్ చేశారని చేపలు పట్టుట గంగపుత్రుల కులవృత్తి, తాత ముత్తాతల నుండి చేపలు పట్టుకొని జీవిస్తున్న వాళ్ళము మనమైతే చెరువులలో మనకు సభ్యత్వం లేకుండా చేశారని, ప్రభుత్వం చేపల చెరువులలో సభ్యత్వాలు చెరువులపై హక్కులు మనకే కల్పించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఈ మధ్యన బీసీఏ కులం లోకి రావడానికి ముదిరాజుల ప్రయత్నిస్తున్నారని, బిసిఎలో ఉన్న 57 కులాల జనాభాతో పోల్చుకుంటే వారి జనాభా సమానంగా ఉంటుందని, జనాభా పరంగా వారు ఎక్కువ సంఖ్యలో ఉండటం వలన బీసీ ఏ లో ఉన్న కులాల మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని అన్నారు. అందుకే బిసి ఎ లో ఉన్న కులాలు మేలుకోవాల్సిన అవసరం ఉందని తమకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించాల్సిన సమయం వచ్చిందని అన్నారు. విద్య, ఉద్యోగ అవకాశాలలో ఇప్పటికే వెనుకబడి ఉన్నామని ముదిరాజులను బీసీ ఏ లో కలిపితే మన పిల్లలు వెనుకబడిపోతారన్నారు. ఆర్థికంగా ముదిరాజులు బలంగా ఉన్నారని వారిని బీసీ ఏ లో కలపద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎర్రబోయిన కిషన్, జీజుల సాగర్, మేదరబోయిన సత్యనారాయణ, అంకాల సుదర్శన్, అంకాల మల్లికార్జున్, పూస యాకాంబరం తదితరులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు

**ప్రజాపక్షం/నెక్కొండ:**మండలంలోని అలంకానిపేట గ్రామంలో తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ ఆ ధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎ వెంకట్‌రెడ్డి రైతులకు సమతుల్య ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు. యూరియాను సిఫారసు మేరకు ఉపయోగించాలని, రసాయన ఎరువులు, పురుగుమందులను విచక్షణ రహితంగా వాడకుండా నేల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. అలాగే పచ్చిరొట్ట ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించారు. సేద్య విభాగ శాస్త్రవేత్త బి మాధవి రైతులకు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉన్న వరి రకాల ఎంపిక, సాగునీటి ఆదా పద్ధతులు పంట మార్పిడి ప్రయోజనాలపై వివరించారు. మండల వ్యవసాయాధికారి ఎ నాగరాజు పంట మార్పిడి విధానం, ఆయిల్ ఫామ్ సాగులో ఉన్న అవకాశాల గురించి రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ చిరఘుపతి, రైతులు, బిఎస్‌సి అగ్రికల్చర్ విద్యార్థులు సుమన్, క్రాంతి ప్రియ పాల్గొన్నారు.



# గాంధీనగర్ ఆదర్శ గ్రామ నిర్మాణంపై గ్రామ సభ

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**మండలం లోని గాంధీనగర్ గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ బానోత్ నిర్మల వెంకన్న ఆధ్వర్యంలో సోమవారం 350 మంది గ్రామ ప్రజలతో ఆదర్శ గ్రామ నిర్మాణంపై అవగాహన కల్పిస్తూ గ్రామసభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి బాలవికాస ఆదర్శ గ్రామం పథకం సీనియర్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ వసంత హాజరై మాట్లాడారు .ఆదర్శ గ్రామం అంటే రోడ్డు భవనాలు నిర్మించుకోవడం కాదని వినూత్న కార్యక్రమాలను చేపడుతూ క్రమ శిక్షణతో గ్రామ ప్రజలు కట్టు బాట్లు నియమాలు పద్ధతులు పెట్టుకుని వాటిని పాటిస్తూ ఊరంతా కలిసి ఒకే మాట ఒకే బాటలో ఐక్యంతో ఉంటే ఆదర్శ గ్రామం సాధించుకోవచ్చని అన్నారు. అభివృద్ధి గ్రామానికి ఆదర్శ గ్రామానికి తేడా అర్థం కావాలంటే డబ్బులుంటే అభివృద్ధి




చేసుకోవచ్చు కానీ ఆదర్శ గ్రామ మంటే ప్రజలందరూ కలిసి ఒకరికొకరు ఆలోచనలు అభిప్రాయాలు పంచుకుంటూ ఐక్యమత్యంతో గ్రామంలో ఉన్న వనరులను గుర్తించి వాటిని సమర్థవంతంగా వినియోగించుకోవడం వల్ల గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించుకోవచ్చు ఈ సందర్భంగా ఎనిమిది కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది అనంతరం గ్రామ సర్పంచ్ బానోత్ నిర్మల వెంకన్న మాట్లాడుతూ గ్రామంలో బాలవికాస సంస్థ ద్వారా నిర్వహించే ప్రతి కార్యక్రమానికి గ్రామ పంచాయతీ నుండి సహకారం అందిస్తామని బాలవికాస ఆదర్శ గ్రామ నిర్మాణ పథకంలో గ్రామాన్ని ఎన్నుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు స్వచ్ఛందంగా గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావడానికి ముందుకొచ్చిన కమిటీల సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ వల్లపు మహేష్ పంచాయతీకార్యదర్శి రఘు వార్డు సభ్యులు మాలోత్ శంకర్ కూరాకుల సురేష్ రమావత్ సంధ్య తేజావత్ హుని లిక్కి కుమారస్వామి బాల వికాస ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ రాజ్ కుమార్ డెవలప్మెంట్ ఏజెంట్లు వినయ్ కుమార్ గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు యువకులు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా వారోత్సవాలు

**ప్రజాపక్షం/కాటారం;**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా యువజన,క్రీడా వారోత్సవాలు సోమవారం మండకేంద్రంలోని టిడబ్ల్యూఆర్ఎస్ క్రీడా మైదానంలో ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా యోగాచ2కె రన్‌తో పాటు పలు క్రీడా పోటీలు ఉత్సాహంగా సాగాయి.ఈ సందర్భంగా జిల్లా క్రీడా సంఘం అధ్యక్షుడు పంతకాని సమ్మయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ యువత ఆరోగ్యవంతమైన జీవిన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు.క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసాన్ని పెం పొందిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా చెస్ ఉపాధ్యక్షుడు గంట దేవదాస్,ఎంపిడిఓ బాబు,ఉప సర్పంచ్ బానయ్య,పూర్ణచందర్ రావు,ఉదరి లక్ష్మణ్,గజ్జల రాజెందర్, క్రీడాకారులు,వాకర్స్ అసోసియేషన్ సభ్యులు,విద్యార్థులు,ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# టిఎంయుఎన్ హర్షితకు రాష్ట్ర స్థాయి అవార్డు

**ప్రజాపక్షం/ములుగు:**హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని టిజిఐఆర్‌డిలో రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం సమన్వయంతో ఈ నెల 15 నుండి 17 వరకు జరిగిన తెలంగాణ మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమంలో ములుగు జిల్లా విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ పాటవాలు ప్రదర్శించారు. జిల్లా నుండి పాల్గొన్న పి హర్షిత(డిజిఎంఎస్ బండారుపల్లి) ఇంటర్నేషనల్ ప్రెస్ విభాగంలో జర్నలిస్టుగా ఉత్తమ ప్రతిభ ప్రదర్శించినందుకు హై కమోడేషన్ ప్రత్యేక అవార్డును సమగ్ర విక్షణ రాష్ట్ర అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ రాధా రెడ్డి చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. తెలంగాణ మోడల్ యూనిటెడ్ నేషన్స్ కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర స్థాయి అవార్డు అందుకొని ములుగు జిల్లాకు పేరు తీసుకొచ్చిన హర్షిత, రాష్ట్ర స్థాయి కార్యక్రమానికి ప్రాతినిధ్యం వహించిన విద్యార్థులను గైడ్ టీచర్లను జిల్లా విద్యాశాఖ అధికారి ఎ సిద్దార్థ రెడ్డి, సమగ్ర శిక్షా జిల్లా కోఆర్డినేటర్లు శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సాంబయ్య, గైడ్ టీచర్ ప్రసన్ కుమార్, టిజిటి పిఎం శ్రీ మోడల్ స్కూల్ బండారుపల్లి, ఇతర అధికారులు, సిబ్బంది అభినందించారు. మన




జిల్లా విద్యార్థులు హర్షిత, అశ్విత, సృజన, వర్షిత, షర్మిణవర్ధిని, జ్యోతిక, మోక్షిత, అనాస్ ఘోరీ, ప్రణయ్ తేజలు వివిధ కమిటీలలో జరిగిన చర్చలు అంతర్జాతీయ అంశాలు, నాయకత్వం నైపుణ్యాలపై విశ్లేషణాత్మక ప్రసంగాలు, సమర్థవంతమైన ప్రాతినిధ్యంతో ములుగు జిల్లా విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ నేటి యువతలో దాగి ఉన్న మేధస్సు, కమ్యూనికేషన్ స్కిల్స్, అంతర్జాతీయ అంశాలపై అవగాహన, నాయకత్వ లక్షణాలకు ఈ కార్యక్రమం గొప్ప వేదికగా నిలిచిందని ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులకు గైడ్ టీచర్లుగా సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు బొంతల కమలాకర్, ప్రధాన కార్యదర్శి పాయం వీరనారాయణ, జమునలు వ్యవహరించారు.

# క్రీడానైపుణ్యాలను పెంపొందించడమే ప్రభుత్వం లక్ష్యం




**ప్రజాపక్షం / వేలేరు :** యువతలో క్రీడానైపుణ్యాలను వెలికి తీయడమే తెలంగాణ రాష్ట్రప్రభుత్వ లక్ష్యమని సర్పంచ్ బిల్ల యాదగిరి అన్నారు.సోమవారం వేలేరు మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి అమరవీరుల స్థూపం వరకు 5కె మారథాన్ రన్‌ను ప్రారంబించారు,ఈసందర్భంగా యాదగిరి మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 99రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో యువజన క్రీడల వారోత్సవాలను పురస్కరించుకొని 5కెమారథాన్ రన్ కార్యక్రమాన్ని ప్రారంబించారు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగించడమే కాకుండా,శరీర ధారుఢ్యాన్ని పెంపొందించడమే కాకుండా క్రమశిక్షణ,కట్టుబాట్లు,ఆరోగ్యంగా ఉండేవిధంగా క్రీడలుదోహద పడుతాయని అన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ బిల్ల యాదగిరి,ఉపసర్పంచ్ కోడూరి శ్రీకర్, ఎంఇఒ మొగిళిచెర్ల చంద్రమౌళి,ఎంపిఒ అఫ్జల్ ,ఎపిఒ విజయ, హౌజింగ్ ఎఇ అభిలాష్,ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది రవిప్రసాద్, రాజేశ్వర్,ప్రదీప్, కరుణాకర్,గ్రామపంచాయితీ కార్యదర్శి సంపత్,వార్డుసభ్యులు,గ్రామస్తులుయువకులుతదితరులుపాల్గొన్నారు.

# అన్నదాతలను ఆదుకోవాలి..

## టిజెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్

**ప్రజాపక్షం / నర్సంపేట :** పంట దిగుబడికి సరిపోయే విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరవాలని టైం కు హమాలీలు రాక ,ట్రాన్స్పోర్ట్ వెహికల్స్ లేక , రోజుల తరబడి రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారని , మరి కొంతమంది రైతులు దిక్కు తోచక ఎంతో కొంతకు ప్రైవేట్ వాళ్లకు తక్కువ ధరకు అమ్ముకుంటున్నారని టీజేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ అన్నారు . ఇది గాక అప్పుడప్పుడు వచ్చే వడ గాలులు వానలు రైతుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు . ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సిబ్బందిని పెంచి ట్రాన్స్పోర్ట్ ఎప్పటికప్పుడు జరిగేటట్టు చూడాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. ఒక ప్రక్క మక్కజొన్న రైతుల బాధలు ఇట్లా ఉండగానే వరి పంట కూడా వస్తుందని వరి ధాన్యం కొనుగోలు కోసమైనా అధిక సంఖ్యలో కొనుగోలు కేంద్రాలు తెరవాలని రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో టీజేఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు షేక్ జావిద్ , కార్యదర్శి వెలిశాల రాజేష్, రాష్ట్ర నాయకులు గుంటి రామచందర్ , బోనగాని రవీందర్, జిల్లా నాయకులు గుంటి సంజీవ, ఎండి సంధాని, సోల్తి సాయి కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులను అన్ని విధాలా ఆదుకోవాలి

## ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సహాయ కార్యదర్శి మందల రవీందర్ రెడ్డి

**ప్రజాపక్షం/భూపాలపల్లి** :తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి అన్ని విధాల ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సహాయ కార్యదర్శి మందల రవీందర్ రెడ్డి కోరారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారులను గుర్తించి ఆదుకోవడానికి కే కేశవరావు అధ్యక్షతన కమిటీ వేయడం హర్షనీయమన్నారు. జీవో నెంబర్ 679 ద్వారా కమిటీకి పూర్తి అధికారాలు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నాం మన్నారు. అయితే కమిటీల పేరుమీద కాలయాపన చేయకుండా ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి జార్ఖండ్ తరహాలో మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా తెలంగాణ ఉద్యమకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి నెల 25 వేల రూపాయల పెన్షన్స్ సౌకర్యం, ప్రతి ఒక్కరికి




250 గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం కొరకు ఐదు లక్షల రూపాయలు, ఉచిత బస్సు, ఉచిత వైద్యం అందించాలని రవీందర్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య,భూపాలపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు గోపరాజు సాంబలక్ష్మి, జిల్లా మహిళా కార్యదర్శి బొమ్మెర రాజేశ్వరి, జేఏసీ చైర్మన్ పైడిపల్లి రమేష్, మేకల సంపత్,క్యాతరాజు సాంబ మూర్తి, బండారి రవి, బట్టు రవి,గీస సంపత్,గాదం జయ సమ్మయ్య, ఎద్దు పుష్ప, వాసాల స్వప్న, పుట్టపాక పుష్ప, మహమ్మద్ అన్వర్, యాళ్ల సురేందర్,సూర రాజేష్ పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న కలెక్టర్



**ప్రజాపక్షం/ములుగు:**తాడ్వాయి మండలం మేడారంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు గిరిజన సంస్కృతి సాంప్రదాయాల డోలు వాయిద్యాల నడుమ ఆలయ ప్రాంగణంలో పూజారులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ వన దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు.

# పేరుకే ఆధార్‌కేంద్రం... ఎప్పుడూ తెరిచింది లేదు

**ప్రజాపక్షం/టేకుమట్ల** :మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యలయంలో ఏర్పటు చేసిన ఆధార్ కార్యలయం ఎప్పటికి తాళం వేసి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడని అసలు ఆధార్ కేంద్రం మండలంలో ఉన్నట్ల లేనట్ల అని బిజెపి మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయాన మాట్లాడుతూ ఆధార్ కేంద్రం ఏర్పటు జరిగితే చిట్యాల,మొగుళ్ళపల్లి మండలాలకు వెళ్లే అవసరం లేకుండా టేకుండా ఆధార్ పనులు పూర్తి అవుతయాని అనుకున్న అవి అడిఆశాలు అయ్యాయని ఆధార్ కేంద్రం మున్నాళ్ల ముచ్చట అయ్యిందని అవేదన వ్యక్తం చేశారు.ఆధార్ కేంద్రం ఎప్పుడు మూసి ఉండడం వల్ల మళ్లీ చిట్యాల,మొగుళ్లపల్లి మండలాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఎర్పడిందన్నారు.తహసిల్దార్ కార్యలయ అవరణలో ఆధార్ కేంద్రం ఉన్న అధికారుల పర్యవేక్షణ లేక పోవడం వల్లనే నిర్వహకుడు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడని,ఇకనైన అధికారులు స్పందించి ఆధార్ కేంద్రం నిర్వహకునిపై తగిన చర్యలు తీసుకోని ఆధార్ కేంద్రం ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా స్టార్ హెల్త్ 20వ వార్షికోత్సవ వేడుకలు




**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ తన 20వ వార్షికోత్సవ వేడుకలను నగరంలోని పోచమ్మ మైదాన్‌లోని వరంగల్ జోన్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం కార్యాలయం నుండి హనుమకొండ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. స్టార్ హెల్త్ జెండాలతో, నినాదాలతో సాగిన ఈ ర్యాలీ నగర ప్రజలను ఆకట్టుకుంది. వేడుకల్లో స్టార్ హెల్త్ అసిస్టెంట్ రీజనల్ హెడ్ గాండ్ల సురేష్, జోనల్ మేనేజర్ రాజారెడ్డి, డివిజన్ మేనేజర్ సాధుల వర్ధన్‌లు పాల్గొని సంస్థ సేవలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కోట్లాది కుటుంబాలకు ఆరోగ్య బీమా రక్షణ కల్పిస్తూ స్టార్ హెల్త్ సంస్థ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు. పాలసీదారుల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలను అందించేందుకు కట్టుబడి పని చేస్తామని తెలిపారు. ఆరోగ్య బీమా రంగంలో స్టార్ హెల్త్ సంస్థ ప్రత్యేక గుర్తింపు సాధించిందని, సాధారణ కుటుంబాలకు సైతం మెరుగైన వైద్య భద్రత అందించే దిశగా అనేక వినూత్న పాలసీలను ప్రవేశ పెట్టిందని పేర్కొన్నారు. సంస్థ అభివృద్ధికి కృషి చేస్తున్న ఏజెంట్లు, సేల్స్ మేనేజర్లు, కార్యాలయ సిబ్బంది, పాలసీదారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వార్షికోత్సవ వేడుకలలో భాగంగా సిబ్బంది, ఏజెంట్ల కోసం ఉచిత ఆరోగ్య శిభిరాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ శిభిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఏజెంట్లు, కార్యాలయ సిబ్బంది, మేనేజర్లు పాల్గొనా వేడుకలను విజయవంతం చేశారు.

# ఏజెన్సీలా మాయమవుతున్న సంప్రదాయాలు

### ప్రకృతితో మమేకమైన గిరిజనుల సంప్రదాయ జీవన విధానాలు కనుమరుగవుతున్న వేళ...

**ప్రజాపక్షం/గూడూరు :** మహబూబాబాద్ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఒకప్పుడు గిరిజనుల జీవనం పూర్తిగా ప్రకృతిపైనే ఆధారపడి ఉండేది. అడవిని నమ్ముకుని జీవించే వారు ఎండాకాలాన్ని ఎదుర్కోవడానికి ఆధునిక సౌకర్యాలు లేక పోయినా సహజసిద్ధమైన పద్ధతులతోనే ఆరోగ్యాన్ని కాపాడుకునేవారు. ప్రస్తుతం ప్లాసిక్ సంస్కృతి ఆధునిక జీవనశలి పెరుగుతున్న నేపథ్యంలో ఆ పాత సంప్రదాయాలు క్రమంగా కనుమరుగుతున్నాయి.గతంలో తనికాకు ఇప్పపూలు అడవి ఫలాల సేకరణ కోసం తెల్లవారుజౌమునే అడవిలోకి వెళ్లే గిరిజనులు తమతో పాటు సహజసిద్ధమైన పాత్రలను తీసుకెళ్లే వారు ఇవి కేవలం అవసరాలకే కాకుండా ఆరోగ్య రక్షణకు రూడా ఎంతో ఉపయోగపడేవి సోరకాయ బుర్రలతో చల్లని నీరు పెద్ద సోరకాయలను ఎండబెట్టి లోపలి భాగాన్ని తీసేసి నీటి పాత్రలుగా తయారు చేసుకునేవారు. వీటిలో నిల్వ చేసిన నీరు ఎండ తీవ్రతలో కూడా చల్లగా ఉండెది. తతాడుతో భుజానికి తగిలించుకుని అడవుల్లో సులభంగా తీసుకెళ్లేవారు.మట్టి రూజాల ప్రత్యేకత మట్టితో చేసిన చిన్న కూజాలు ముంతలు గిరిజనుల నిత్యజీవితంలో భాగమయ్యేవి.మట్టి సహజ గుణాల వల్ల నీరు చల్లగా ఉండటంతో పాటు శరీరానికి ఉపశమనం కలిగించేది ఎండకాలంలో వడదెబ్బ నుంచి రక్షణగా పనిసేదని పెద్దలు చెబుతున్నారు. వెదురు గొట్టాల్లో నీటి నిల్వ లావుగా ఉన్న వెదురు




కర్రలను లోపల శుభ్రపరచి నీటి పాత్రలుగా ఉపయోగించేవారు. ఇవి బలంగా ఉండటంతో అడవి మా ర్గాల్లో పగిలే ప్రమా ధం తక్కువగా ఉండే ది. గంటల తరబడి నీరు చల్లగా నిల్వ ఉండటం వీటి ప్రత్యేకత.ఆకులతో తయారైన దో న్నెలు మూదుగ ్ధదుగ ఆకులతో దోన్నెలు తయారు చేసి అందులో అన్నం అంబలి తీసుకెళ్లేవారు. ఈ ఆకుల్లో భోజనం చేస్తే ప్రత్యేకమైన వాసనతో పాటు సహజ చలవ కూడా లభించేదని గిరిజన పెద్దలు గుర్తుచేసుకుంటున్నారు. ఉపయోగం ముగిసిన తర్వాత అవి మళ్లీ ప్రకృతిలో కలిసిపోవడం పర్యావరణ హితంగా ఉండేది. తోలు తిత్తుల వినియోగం అడవుల్లో దూర ప్రయాణాలు చేసే వేటగాళ్లు గిరిజన పెద్దలు జంతువుల చర్మంతో తయారు చేసిన తిత్తుల్లో నీటిని నిల్వ చేసుకునేవారు. ఎక్కవ పరిమాణంలో నీటిని తీసుకెళ్లేదానికి ఇవి అనువుగా ఉండేవి. మోదుగ చాపలతో చల్లధనం మోదుగ ఆకులతో అల్లిన చాపలు గొంగళ్లు నీటి పాత్రలపై కప్పి ఉంచేవారు వాటిని తడిపి కుండపై కప్పడం వల్ల నీరు రోజంతా చల్లగా ఉండేది. ఫ్రీజ్‌లు లేని రోజుల్లో ఇదే సహజ శీతలీకరణ పద్ధతిగా ఉపయోగపడేది. ప్రకృతితో ముడిపడిన ఆరోగ్యరహస్యాలు ప్లాస్టిక్ బాటిళ్లు రసాయన పదార్థాలు లేని ఆకాలంలో గిరిజనులు ఉపయోగించిన ఈ సంప్రదాయ పద్ధతులు ఆరోగ్యనికి మేలు చేయడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా దోమదపడ్డాయి, ప్రస్తుతం ఆధునిక జీవనఃఐలితో ఈ పద్ధతులు కనుమరుగువుతున్నా వాటి వెనుక ఉన్న సహజ జ్ఞానం ఇప్పటికీ ఆదర్శప్రాయమేనని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ఉపాధ్యాయుడి కూతురు ప్రభుత్వ కళాశాల టాపర్

**ప్రజాపక్షం/తొర్రూరు :** ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే నాణ్యమైన విద్య అందుతుందనే విషయాన్ని మరోసారి నిరూపిస్తూ తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని యనమల యశస్విని హెచ్‌ఈసీ విభాగంలో వెయ్యి మార్కులకు గాను 905 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. ప్రజాపాలన ప్రగతి నివేదికల కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రత్యేకంగా సన్మానించారు. మండలంలోని పోలెపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న యనమల యాకన్న కుమార్తె యశస్విని కృషి, పట్టుదలతో చదివి ఉత్తమ ప్రతిభకనబర్చడం పట్ల అధికారులు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ కళాశాలల్లోనూ కార్పొరేట్ స్థాయిలో విద్య అందుతోందని, విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేస్తే ఉన్నత ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ విద్యార్థిని యశస్విని సాధించిన విజయం ప్రతీ ఒక్క విద్యార్థికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆకట్టుకునే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలి

**ప్రజాపక్షం/కాళేశ్వరం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో ఈ నెల 21 నుండి జూన్ 1 వరకు జరుగనున్న సరస్వతీ అంత్య పుష్కరాల సందర్భంగా నిర్వహించనున్న సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లను సోమవారం రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నరసింహా రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పుష్కరాల సమయంలో భక్తులకు ఆధ్యాత్మికతతో పాటు సాంస్కృతిక వాతావరణాన్ని కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలు సమయపాలనతో, క్రమబద్ధంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వేదికలు, సౌండ్, లైటింగ్ తదితర ఏర్పాట్లు సమగ్రంగా ఉండేలా ఏర్పాటు చేయాలని సూచి ంచారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సదుపాయాలు కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కార్యాలయ పరిపాలన అధికారి విజయ్, భూపాలపల్లి టీఎస్సెస్ కళాకారుడు మైసా శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి తీరం వద్ద వరదలపై మాక్ డ్రిల్



**ప్రజాపక్షం/కాళేశ్వరం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం గోదావరి నదిలో వరదలు సంభవించిన సందర్భంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, సహాయక చర్యలపై ప్రజలకు, సిబ్బందికి అవగాహన కల్పించే ఉద్దేశంతో జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆదేశాల మేరకు మాక్ డ్రిల్ నిర్వహించారు ఎస్‌డీఆర్‌ఎఫ్, రెస్క్యూ బృందాలు, ఆరోగ్య శాఖ, రెవెన్యూ, పోలీస్ శాఖల సమన్వయంతో మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ సిరిశెట్టి సంకీర్త్, అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి పాల్గొని మాక్ డ్రిల్ ప్రదర్శనలను పరిశీలించారు. వరదల సమయంలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, రెస్క్యూ ఆపరేషన్లు నిర్వహించడం, గాయపడిన వారికి తక్షణ వైద్య సహాయం అందించడం, సమాచార వ్యవస్థలో సమన్వయం వంటి అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ, వర్షాకాలంలో వరదల ప్రమాదం అధికంగా ఉండే ప్రాంతాల్లో అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తే ప్రాణనష్టం, ఆస్తి నష్టాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు. ప్రజలు కూడా అధికారుల సూచనలను పాటిస్తూ పోలీస్ మరియు రెస్క్యూ సిబ్బందికి సహకరించాలని కోరారు. మాక్ డ్రిల్ ద్వారా విపత్తు నిర్వహణలో శాఖల మధ్య సమన్వయం మరింత మెరుగుపడుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ మారథాన్‌కు విశేష స్పందన

### ప్రజాపాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా గూడూరులో భారీ ర్యాలీ నిర్వహణ

**ప్రజాపక్షం/గూడూరు :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గూడూరు మండల కేంద్రంలో సోమవారం ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ మారథాన్ ఫిజికల్ లిటరసీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. యువతలో ఆరోగ్య చైతన్యం పెంపోందించడం శారీరక దృఢత్వం ప్రాముఖ్యతను తెలియజేయడం లక్ష్యంగా ఈకార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.ఈకార్యక్రమానికి గూడూరు సర్పంచ్ సునీత కొమ్మాలు నాయక్ ముఖ్యంగా హాజరై మారథాన్ ర్యాలీలో పాల్గోన్నారు. ర్యాలీలో ప్రజాప్రతినిధులు మండల స్థాయి అధికారులు పోలీస్ సిబ్బంది ఆశా వర్కర్లు యువత పెద్ద సంఖ్యలో పాల్గోన్నారు. ఈ ర్యాలీ ఎంపిడివో కార్యాలయం నుండి ఎమ్మార్వోకార్యాలయం వరకు భారీ ర్యాలి నిర్వహించారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ చంటి స్వామి అధికారులు ప్రజాప్రతి నిధులు తదితరలుపాల్గోన్నారు.

## పుష్కరాల ఏర్పాట్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలి



జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/భూపాలపల్లి/కాళేశ్వరం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందన కాళేశ్వరం క్షేత్రంలో ఈ నెల 21 నుండి జూన్1వరకు నిర్వహించనున్న సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లను సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధాన ఘాట్‌ను పరిశీలించిన కలెక్టర్ భక్తుల సౌకర్యార్థం గోదావరి నదిలో క్వయర్ మ్యాట్ ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య పనులను వేగవంతం చేసి పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. భక్తులు సమాచారం తెలుసుకునేలా తగిన సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం హెలిప్యాడ్‌ను పరిశీలించి,హెలిప్యాడ్ చుట్టూ బ్యారికేడ్లు ఏర్పాటు చేయడం, నీరు చల్లడం, ప్రధాన ఘాట్ నుండి సరస్వతి ఘాట్ వరకు ఏర్పాటు చేసిన తాత్కాలిక రహదారిపై దుమ్ము లేవకుండా నిరంతరం నీటిని పెట్టించాలని ఆదేశించారు. అలాగే హెలిప్యాడ్ వద్ద పెయింటింగ్,రోడ్డు మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం సరస్వతి ఘాట్‌ను పరిశీలించిన కలెక్టర్ భక్తులు దుస్తులు మార్చుకునే గదులు, షవర్ ట్యాప్స్ వంటి సదుపాయాలను పరిశీలించారు. గోదావరి నదిలో నీటి మట్టాన్ని పరిశీలించి, భద్రతా చర్యల్లో భాగంగా భక్తులు నదీ ప్రవాహంలోకి వెళ్లకుండా ప్రతి 50 మీటర్లకు బ్యారికేడ్లు ఏర్పాటు చేసి, గజ ఈతగాళ్లను నియమించాలని ఆదేశించారు. పుష్కర ఘాట్ మెట్లపై వేసిన అచ్చుల డిజైన్లకు రంగులు వేయాలని,సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాటు చేస్తున్న సదుపాయాలను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.అదే విధంగా స్టాల్స్ ఏర్పాటు ప్రాంతాన్ని,టెం ట్ సిటీ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం క్షేత్రంలో మ్యూజియం నూతన నిర్మాణం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పుష్కరాలకు సమయం తక్కువగా ఉన్నందున ముఖ్యమైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మ్యూజియంలో ఏర్పాటు చేసిన పురాతన విగ్రహాల వద్ద పూర్తి సమాచారాన్ని ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి , ఆర్డిఓ లు హరికృష్ణ, రవీందర్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతి రాజ్, విద్యుత్తు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీలు

### యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాడిశ ఆదినారాయణ

**ప్రజాపక్షం/మంగపేట :** తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దణసరి అనసూయ సీతక్క జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజ సూర్య సూచనల మేరకు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ అసెంబ్లీ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి సూచనల మేరకు సోమవారం రోజున మంగపేట మండలం బోర్ నర్సాపురం గ్రామంలో నూతన యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు జోగ రామచందర్ ఉపాధ్యక్షులు నూతుల కంటి మహేష్, ప్రధాన కార్యదర్శి గద్దల మురళి, వర్కింగ్ ప్రెసిడెంట్ కుందన సంజయ్ సోషల్ మీడియా ఇంచార్జ్ మంకిడి వంశీ గుమ్మడాల సునీల్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ గ్రామ కమిటీని ఉద్దేశించి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బాడిషా ఆదినారాయణ మాట్లాడుతూ, ప్రతి ఒక్క గ్రామంలో యూత్ కాంగ్రెస్ బలోపేతం చేయడానికి ప్రతి ఒక గ్రామంలో యూత్ కమిటీ వేస్తూ యువజన కాంగ్రెస్ నాయకులను గ్రామ కమిటీలోకి తీసుకొని కాంగ్రెస్ పార్టీని గ్రామాల్లో పటిష్టం చేస్తూ రాబోయే ఎన్నికల్లో మంత్రి సీతక్క గెలుపు కోసం యూత్ గ్రామ మండల స్థాయిలో యువజన కాంగ్రెస్ సీతక్క సైన్యంలో చేయాలని ప్రతి యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి గెలుపు కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ గౌరవ అధ్యక్షులు కుర్సం రమేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు దివాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు నూతిల కంటి రాజు, గద్దల సాయి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిలు బిల్పాటి నరేష్, పాయం సతీష్, యూత్ కాంగ్రెస్ మండల ప్రచార కార్యదర్శి మూగల చంటి, యూత్ కాంగ్రెస్ కార్యదర్శులు జాడి మురళి, లంజపెల్లి రమేష్, పిట్టల నాగేంద్రబాబు, మద్దెల ప్రవీణ్, జంగం భానుచందర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నిత్యావసరాలు అందజేత




**ప్రజాపక్షం/రాయపరి :** మండలంలోని మైలారం గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ సిబ్బంది చిర్ర సాయమ్మ భర్త చిర్ర సాయిలు ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం బాధిత కుటుంబాన్ని బిఆర్ఎస్ మండల నాయకులు లేతకుల రంగారెడ్డి పరామర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కెజిల బియ్యం, ఆయిల్ క్యాన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తాటికాయల కేతమ్మ, పార్టీ ముఖ్య నాయకులు పెరటి యాదవరెడ్డి, గబ్బేట యాకయ్య, ఐత కొమురయ్య, లింగాల శ్రీనివాస్, సుధీర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల ఉద్యమాన్ని గుర్తించి ఉద్యమకారుల సంక్షేమానికి కమిటీని నియమించడం హర్షనీయమని ఆ సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఉద్యమకారుల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.ఈ కార్క్రమంలో ఆ సంఘం నాయకులు దేవ్‌సింగ్, మల్లారెడ్డి, అంజిరావు, దండయ్య, మార్కండేయ, వెంకన్న, సోమయ్య, ఎల్లన్న, మహేందర్, యాకయ్య, మహేందర్, రాజు, తిరుపతి రెడ్డి, లెనిన్, నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

## బోనమెత్తిన ఝాన్సిరెడ్డి

**ప్రజాపక్షం/పాలకుర్తి :** మండలంలోని ముత్తా రం గ్రామంలోని గౌడ కులస్థుల ఆరాధ్య దైవమైన శ్రీకంఠమహేశ్వర స్వామి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హనుమాండ్ల ఝాన్సిరెడ్డి హాజరై బోనమెత్తి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అనాధ ఆశ్రమంలో కడియం వినెయ రాణి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** స్టేషన్‌ఘనపూర్ ఎమెమ్మెల్యే కడియం శ్రీహరి సతీమణి కడియం వినెయరాణి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని ప్రజాదరణ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. తమ్మడపల్లి ఐ కాంగ్రెస్ పార్టి జిల్లా నాయకులు గాదెపాక సుధాకర్ బాబు, వినెయ రాణి జన్మదిన వేడుకలు ఒకే రోజు ఉండడంతో ఈ సందర్భంగా ప్రజాదరణ ఆశ్రమంలో కేక్ కట్ చేసి ఆశ్రమంలో చదువుకుంటున్న పిల్లలందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, మార్కెట్ వైస్ చైర్మన్ ఐలయ్య, సర్పంచ్‌లు మోహన్ రావు, హరిబాబు, నాయకులు బిక్షపతి, శ్రీనివాస్, పెద్దిరెడ్డి, కృష్ణమూర్తి, యాదగిరి, యాకయ్య, సతీష్, డానియల్, సారంగం, పాల్గొన్నారు.

## టు కె రన్ ప్రారంభించిన ఎంపిడిఒ మేనక పాడెల్

**ప్రజాపక్షం/దేవరుప్పుల :** మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా ప్రాంగణం నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు డ్రగ్స్ రహిత సమాజం, రోడ్డు భద్రతపై యువతకు ఏర్పాటు చేసిన టూ కే రన్‌ను ఎంపీడీవో మేనక పాడెల్‌ను సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్‌తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో యువజన క్రీడల వారోత్సవాల సందర్భంగా టూ కే రన్‌ను ప్రారంభించామని తెలిపారు. అనంతరం యోగా ఆసనాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్, సర్పంచ్ రవి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్యాన్ని బలి తీసుకుంటున్న మొబైల్ ఫోన్లు



**ప్రజాపక్షం/నెక్కొండ:** ఒకప్పుడు ఇంటి ముందు మట్టిలో ఆడుకుంటూ స్నేహితులతో గోల చేస్తూ గడిచే చిన్నారుల బాల్యం..ఇప్పుడు చేతిలో మొబైల్ ఫోన్‌తో నాలుగు గోడల మధ్యే ముగుస్తోంది. ఏడుస్తే ఫోన్, తిన కపోతే వీడియో, అల్లరి చేస్తే కార్టూన్ అంటూ చిన్న వయసులోనే మొబైల్ ఫోన్లకు అలవాటు చేస్తున్న తల్లిదండ్రుల తీరు భవిష్యత్తు తరంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఇదే పరిస్థితి కనిపిస్తోంది. చిన్నారులు గంటల తరబడి మొబైల్ స్క్రీన్‌లకు అతుక్కుపోవడంతో శారీరక ఎదుగుదల మందగించడం, కంటి సమస్యలు, నిద్రలేమి, జ్ఞాపకశక్తి తగ్గడం వంటి సమస్యలు పె రుగుతున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా బయట ఆటలు తగ్గిపోవడంతో పిల్లలో సహజ చురుకుదనం క్షీణిస్తుంది. మరో వైపు మొబైల్ ఫోన్లలో హింసాత్మక వీడియోలు, వేగవంతమైన కార్టూన్లు చూడడం వలన చిన్నారుల్లో కోపం, అసహనం, చిరాకు పెరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. తల్లిదండ్రులు ఫోన్ తీ సేస్తే ఏడుపులు, అరుపులు, ఆగ్రహావేశాలు సాధారణమవుతున్నాయి. కొన్ని కుటుంబాల్లో పిల్లలు భోజనం కూడా మొబైల్ లేకుండా చేయని పరిస్థితి నెలకొంది.

**ఆటలకు దూరం..ఆరోగ్యానికి ముప్పు**

గ్రామాల్లో సాయంత్రం వేళల్లో ఒకప్పుడు పిల్లల ఆటలతో కళకళలాడే వీధులు ఇప్పుడు వెలవెలబోతున్నాయి. పాఠశాల నుండి ఇంటికి వచ్చిన వెంటనే ఫోన్ పట్టుకుంటున్న చిన్నారులు బయట ప్రపంచానికే దూరమవుతున్నారు. దీనితో ఊబకాయం, మెడనొప్పులు, కంటి చూపు మందగించడం వంటి సమస్యలు చిన్న వయసులోనే కనిపిస్తున్నాయని వైద్య వర్గాలు చెబుతున్నాయి.

**తల్లిదండ్రులే కారణమా?**

ఉద్యోగాలు, పనుల ఒత్తిడిలో పిల్లలను కాసేపు మౌనంగా ఉంచేందుకు మొబైల్ ఫోన్లను అందించడం తల్లిదండ్రులకు అలవాటుగా మారింది. అయితే అది అలవాటు తర్వాత వ్యసనంగా మారి పిల్లల భవిష్యత్తును దెబ్బతీస్తోందని ఉపాధ్యాయులు, నిపుణులు, డాక్టర్లు, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిపుణుల సూచనలు ఇలా ఉన్నాయి. రోజుకు పరిమిత సమయం మాత్రమే మొబైల్ వినియోగించేందుకు అనుమతి ఇవ్వాలని, అలాగే చిన్నారులను బయట ఆటలకు ప్రోత్సహించాలని కుటుంబ సభ్యులతో మాట్లాడే ఒక అలవాటు పెంచాలని సూచించారు. నిద్రకు ముందు స్క్రీన్ వినియోగం నిలిపివేయాలని పిల్లలకు సమయం ఇవ్వకుండా మొబైల్ ఇవ్వడం సులభం..కానీ అదే వారి బాల్యాని మెల్లగా బలి తీసుకుంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపుకు ప్రభుత్వ నిర్ణయం

## ఉద్యమకారుల పోరాటానికి విజయం

### బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు

**ప్రజాపక్షం/వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలను, ఉద్యమకారులను గుర్తించి తగిన న్యాయం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించడం ఉద్యమకారులు చేసిన పోరాటాలకు విజయమని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర సాధనకై తొలిదశ ,మలిదశ ఉద్యమ అమరవీరుల కుటుంబాలకు నెలకు 25000 గౌరవ పెన్షన్ , వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని , తెలంగాణ ఉద్యమకారులపై ఉన్న కేసులను ఎత్తివేసి వారికి 250 గజాల ఇళ్ల స్థలాలను కేటాయిస్తామని, ఉద్యమకారులకు తగిన గుర్తింపు , గౌరవం ,సంక్షేమం లభించే విధంగా చర్యలు చేపడతామని చేసిన వాగ్దానాలను రెండున్నర సంవత్సరాలకు ఆలస్యంగా నైనా అమలు జరిపేందుకు నిర్ణయించి తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపునకు ప్రభుత్వం అధికారికంగా కమిటీ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కమిటీ తొలి సమావేశం ఆదివారం హైదరాబాద్‌లో జరిపి తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం కలిగించేందుకు అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించి వారి నుండి ప్రతిపాదనలు సూచనలు సలహాలు తీసుకోవాలని నిర్ణయించడం హర్షించదగిందన్నారు. కమిటీ సభ్యులు జిల్లాలలో పర్యటనలు చేసి విస్తృతంగా ప్రజాభిప్రాయాలు స్వీకరించాలని నిర్ణయించడం, 1969 తొలి దశ ,మలిదశ ఉద్యమకారులతో సమావేశమై ప్రతిపాదనలు తీసుకొని ఉద్యమకారుల గుర్తించేందుకు స్పష్టమైన ప్రమాణాలను రూపొందించి సమగ్రమైన జాబితా తయారుచేసి వారికి అందించాల్సిన గౌరవాలు గుర్తింపులు సంక్షేమ సౌకర్యాలపై ప్రభుత్వానికి సిఫారసు చేయడం వంటి అంశాలు మొదటి సమావేశంలో చర్చించడం సముచితంగా ఉందన్నారు. ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఏ మాత్రం కాలయాపన చేయకుండా రాజకీయాలకతీతంగా నిష్పక్షపాతంగా పారదర్శకంగా సమగ్రంగా పరిశీలన చేసి ఉద్యమకారుల జాబితాను నిర్దిష్టమైన కాల వ్యవధిలో రాష్ట్ర ప్రభుత్వానికి అందించాలని వెంకట్రాములు కమిటీ సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

## పుస్తక పఠన సంస్కృతిని పెంపొందించే వినూత్న కార్యక్రమం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** చిన్నారుల్లో పుస్తక పఠనం పట్ల ఆసక్తిని పెంపొందించడం, చదివిన పుస్తకాలను అవసరం తీరిన తరువాత సమీప గ్రంథాలయాలకు అందించి మరెందరికో విజ్ఞానాన్ని పంచే లక్ష్యంతో ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ ప్రారంభించిన "ఐ లవ్ రీడింగ్ – ఐ లైక్ లైబ్రరీ" కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ అభినందించారు.సోమవారం తన కార్యాలయంలో కార్యక్రమానికి సంబంధించిన లోగోను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, మూడు దశాబ్దాలుగా పుస్తక ప్రచురణ రంగంలో అనుభవం కలిగిన శ్రీనివాస్ అనేక సామాజిక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నారని కొనియాడారు. పుస్తక పఠనం ద్వారా సమాజంలో జ్ఞానం, విలువలు, ఆలోచనా శక్తి పెరుగుతాయని పేర్కొన్నారు.కార్యక్రమ రూపకర్త నిమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ, "ఒక పుస్తకం ఒకరి చేతిలో మాత్రమే కాకుండా పదిమందికి చేరినప్పుడే దాని అసలు విలువ పెరుగుతుంది. చదివిన పుస్తకాలను ఇంట్లో నిల్వ చేయకుండా సమీప గ్రంథాలయాలకు అందిస్తే అది విజ్ఞాన దానం చేసినట్లే" అని అన్నారు.తాను గత మూడు దశాబ్దాలుగా ప్రముఖులను కలిసిన సందర్భాల్లో బొకేలు, శాలువాల బదులుగా పుస్తకాలను బహుమతిగా అందిస్తున్నానని, వివిధ కార్యక్రమాల్లో చిన్నారులను కలిసినప్పుడు కూడా వారికి పుస్తకాలను బహూకరించడం అలవాటుగా కొనసాగిస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా పబ్లిక్ గార్డెన్ బాలల గ్రంథాలయానికి ప్రముఖ శాస్త్రవేత్తల, దేశ నాయకులకు సంబంధించిన విశేషాలతో కూడిన పుస్తకాలను గ్రంథాలయ చైర్మన్ కు అందించారు."ఐ లవ్ రీడింగ్ – ఐ లైక్ లైబ్రరీ" కార్యక్రమం ఒక రోజు కార్యక్రమం మాత్రమే కాకుండా నిరంతర ప్రజా ఉద్యమంగా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. తమ వద్ద ఉన్న పుస్తకాలను గ్రంథాలయాలకు లేదా ప్రభుత్వ పాఠశాలలకు విరాళంగా ఇవ్వదలచిన వారు 99497 09866 నంబర్‌కు సంప్రదిస్తే, అవసరమైన గ్రంథాలయం లేదా పాఠశాల వివరాలు తెలియజేసి తాను కూడా ఈ సేవా కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతానని పేర్కొన్నారు.ప్రస్తుతం పిల్లలు మొబైల్ ఫోన్లకు ఎక్కువగా అలవాటు పడుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు వారిని పుస్తకాలు, వార్తాపత్రికలు చదివే దిశగా ప్రోత్సహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పఠన సంస్కృతి పెరిగితేనే భావి తరాలు విజ్ఞానవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంట్లో పుస్తకం – ప్రతి గ్రామంలో గ్రంథాలయం – ప్రతి చిన్నారిలో పఠన ఆసక్తి అనే లక్ష్యంతో ముందుకు సాగాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## వివాదాస్పదంగా ఎస్ఐల బదిలీలు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** బచ్చన్నపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐలు వివాదాస్పదంగా, అవినీతి ఆరోపణల నేపథ్యంలో బదిలీలు కావడం మండలంలో చర్చనీయాంశమైంది. ఇటీవల ఎస్ఐ హమీద్‌పై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెల్లువెత్తడంతో ఆయనను కమిషనరేట్‌కు అటాచ్ చేశారు. గతంలో సంచలనం రేపిన విశ్రాంత ఎంపీడీవో హత్య కేసు సమయంలో పనిచేసిన ఎస్ఐ కూడా బదిలీ కావడం తెలిసిందే. తాజాగా మరో ఎస్ఐ అటాచ్ కావడంతో పోలీస్ వ్యవస్థపై చర్చ సాగుతోంది. మూడు జిల్లాల సరిహద్దుగా ఉన్న పెద్ద మండలమైన బచ్చన్నపేటలో విధులు నిర్వహించడం సవాలుగా మారిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ శ్రీకాంత్ శాంతిభద్రతలు, రాజకీయ ఒత్తిడులు, వివాదాస్పద కేసులు, సివిల్ పంచాయితీలను ఎలా ఎదుర్కొంటారన్న అంశంపై ఆసక్తి నెలకొంది. అక్రమ ఇసుక రవాణా, మద్యం బెల్టు దుకాణాలు, గంజాయి వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎల్లమ్మ తల్లి బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోని జయగిరి గ్రామంలో నిర్వహించిన ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామ మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పిస్తూ భక్తిశ్రద్ధలతో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలంతా ఐక్యంగా, ఆనందోత్సాహాలతో జరుపుకోవడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు.ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలు, గ్రామీణ సంప్రదాయాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే అన్నారు. గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఝాన్సీ రెడ్డి

**ప్రజాపక్షం/రాయపర్తి :** మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గద్దె మాధవరావు తండ్రి గద్దె అనుమయ్య అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న టిపిసిసి ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అనుమయ్య పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, జాటోత్ హమ్యా నాయక్, మాచర్ల ప్రభాకర్, పాల్వంచ కోటేశ్వర్, ఐరెడ్డి ఎల్లారెడ్డి, ఎండి నయిమ్, గుగులోత్ యాకూబ్, గారే బిక్షపతి, కందికట్ల యాకయ్య, నాగేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**ప్రజాపక్షం/రాయపర్తి :** రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన బక్కతట్ల కుమార్(22) అనే యువకుడు మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలోని వెంకటాపురం గ్రామంలో తన గడ్డి కోసే మిషన్ వద్దకు వెళ్లి పనులు ముగించుకొని ఇంటికి వెళ్ళి తిరిగి వస్తుండగా ఆదివారం రాత్రి మండలంలోని మొరిపిరాల శివారులోని హరిచందన కాటన్ మిల్ వద్ద రోడ్డుపై ఆగి ఉన్న ట్రాక్టర్ వెనుక నుండి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ రాజేందర్ ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుడి తండ్రి బక్కతట్ల రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేందర్ తెలిపారు.

## మంత్రి దామోదర్ రాజనర్సింహా సంతాపం

### ఈతకు వెల్లిన చిన్నారులు మృతి చెందడం బాధాకారం

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** చిన్నారుల తల్లి దండ్రులకు తన ప్రగాఢ సానుభూతి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజర్సింహ తెలిపారు. అందోల్ నియోజకవర్గం ఓని రాయికోడ్ మండల పిపడ్ పల్లి రామోజి పల్లిలో ఈతకు వెళ్లి ముగ్గురు చిన్నారులు దురదృష్టవశాత్తు వాగులో పడి మృతి చెందిన సంఘటన మంత్రి దిగ్రాంతి వ్యక్తం చేశారు. అనంతరం చిన్నారుల కుటుంబాలకు తన ప్రగాడ సానుబూతి తెలిపారు.

## సీతానగర్‌లో నామమాత్రంగా ధాన్యం కొనుగోలు కేంద్రం

**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభమై నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు కొనుగోలు ఎందుకు జరపడం లేదని బిజెపి జిల్లా నాయకులు బ్రహ్మం అన్నారు. మండల పరిధిలోని సీతా నగర్ గ్రామంలో ఐ కెపి ఆధ్వర్యంలో సెంటర్ ను ప్రారంభించి రెం డు నెలలు కావస్తున్న ఇప్పటివరకు ఒక వడ్ల గింజ కూడా కొనుగోలు చేయలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది ఇప్పటికే చేసేదేమీ లేక వారి సొంతంగా తక్కువ రేటుకు బయట వ్యక్తులకు అమ్ముకుంటున్నారు. ఈ విషయాన్ని స్థానిక తాసిల్దార్ దృష్టికి తీసుకువచ్చి ఫోన్లో మాట్లాడి తెలిపారు. పేరుకు మాత్రమే వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేసి చేతులు దులుపుకున్న ఐకెపి అధికారులు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే కొనుగోలును ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులతో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేస్తామని హెచ్చరించారు.

## మిన్పూర్ వద్ద రైతుల భారీ ధర్నా, రాస్తారోకో

### లారీల కొరుతతో ఆగిన ధాన్యం

**ప్రజాపక్షం/పాపన్నపేట :** ధాన్యం తరలించేందుకు లారీలు ఏర్పాటు చేయడం లేదని ఆరోపిస్తూ మండల పరిధిలోని మిన్పూర్ వద్ద రైతన్నలు సోమవారం రాస్తారోకో నిర్వహించారు. దీంతో మెదక్ బొడ్మట్‌పల్లి రహదారిపై మిన్పూర్ వద్ద ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. ధాన్యం తరలింపు కోసం వాహనాలు ఏర్పాటు చేయడం లో అధికారులు వి ఫలం అయ్యారని, అకాల వర్షాలు సంభవిస్తే ధాన్యం తడిసి పోయే అవకాశాలు ఉందని, కొనుగోలు కేంద్రాల నిర్లక్ష్యంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రైతులు రాస్తారోకోలో పాల్గొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు పేరుకుపోతుండగా, వాటిని తరలించేందుకు అవసరమైన లారీలు అందుబాటులో లేక తాము రోడ్ ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు వెల్లడించారు. రోజుల తరబడి ధాన్యం తూకంకాకపోవడంతో తాము కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చి రాత్రింబవళ్లు అక్కడే కాపలా కాస్తున్నమన్నారు. తూకం పూర్తైన ధాన్యాన్ని మిల్లులకు తరలించకపోవడంతో తమ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆరోపించారు. ఈ విషయం తెలుసుకున్న పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని రైతులకు నచ్చజెప్పి రాస్తారోకో విరమింప చేశారు.

## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ, కలెక్టర్



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** అలియాబాద్, కంది గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పరిశీలించారు. సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అనంతరం గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. రైతులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు అండగా నిలుస్తూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు భద్రత్తా సౌకర్యాలు కల్పించాలని, పోలీసు శాఖ తరపును అన్ని రకాల భద్రత పరమైన ఏర్పాట్లకు సిద్ధంగా ఉన్నాయని ఎస్పీ పారితోష్ అన్నారు. రాష్ట్రాలకు చెందిన ధాన్యాన్ని అక్రమంగా తెలంగా రాష్ట్రంలో విక్రయించకుండా చెక్ పోస్టుల వద్ద కట్టు దిట్టమైన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. శాంతి భద్రతలు పరిరక్షించడంతో పాటు రైతులు ప్రయోజనాలను కాపాడేల చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్




**ప్రజాపక్షం/హుస్నాబాద్ :** మే 18కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని వెంటనే మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసి బండి భగీరథ్‌ను కఠినంగా శిక్షించి బాధితురాలకి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌బాబు ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సతీష్‌బాబు మాట్లాడుతూ బండి సంజయ్‌ని పదవి నుండి తొలగించ కుంటే కేసును తప్పుదోవ పట్టిస్తారని తప్పు చేసిన కొడుకుని 9 రోజులు దాచిపెట్టి న మంత్రి కేసును లేకుండ చేసి బాధితురాలికి అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. బేటీ బచావో...బేటీ బడావో అనే నినాదం కేవలం ప్రధాన మంత్రి వచ్చినప్పుడే పనిచేస్తుందాలేక దేశంలోని ప్రతి ఒక్కరికి పనిచేస్తుందాఅని ప్రశ్నించారు. బహుశ దేశ చరిత్రలోనే ఎక్కడ కూడ ఒక కేంద్ర మంత్రి కొడుకుపై లుక్ ఔట్ నోటీసులు జారీ కాలేదన్నారు. మైనర్‌బాలిక అన్యాయం చేసింది మంత్రి కొడుకైతే బాలిక తల్లి తండ్రులను భయభ్రాంతులగురి చేసింది స్వయాన కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. అంత తీవ్రమైన కేసుకుని నీరు గార్చే ప్రయత్నం చేసింది రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంతరెడ్డి పాత్ర ఎంతో ఉందని అన్నారు. నిజ నిజాలు వ్రాయకుండ మీడియాను గొంతునొక్కి వార్తలురాకుండ చేసింది ముఖ్యమంత్రి ,కేంద్ర మంత్రులన్నారు. బాధితురాలుకు ఆ న్యాయం జరిగితే బిఆర్ ఎస్ పార్టీ మహిళ నాయకురాళ్లు , విద్యార్థి సంఘాలు పోరాటం చేయుటకు వెనుకడుగు వేయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరెడ్డి, వెంకట్రాంరెడ్డి , పట్టణ అధ్యక్షుడు అన్వర్‌పాషా, ఐలేని మల్లికార్జున్‌రెడి, మాజీ ఎంపిపి, జడ్పిటీసీలు, కౌన్సిలర్లు వాల సుప్రజా, గాదెపాక రవిందర్, వంగ వెంకట్రాంరెడ్డి, బీలు నాయక్, తో పాటు బిఆర్ ఎస్ నాయకులు, సర్పంచులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## విశ్వశాంతి, మానవీయ విలువల పరివ్యాప్తికి దాతృత్వ గుణమే మిన్న



**ప్రజాపక్షం/సిద్దిపేట :** తన సంపాదనలో కొంత భాగం సహాయం చేసినప్పుడు జీవితం ఏంతో సంతృప్తినిస్తుందని ఆర్ట్ ఆఫ్ గివింగ్ తెలంగాణ కన్వీనర్ వినోద్ మోదా ని అన్నారు. ఇతరులకు సేవా చేయాలనే ఉద్దేశ్యంతో ఆర్ట్ఆవ్ గివింగ్ సంస్థ పనిచేస్తుందన్నారు. గత 15 ఏండ్ల క్రితం ప్రముఖ విద్యావేత్త మానవత మూర్తి అచ్యుత్ సామాంత ప్రారంభించగా.. ఇంతింతై వటుడింతయై అనుచందంగా నేడు అంతర్జాతీయ స్థాయికి ఎదిగిందన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని జయశంకర్ స్టేడియంలోని వాలీబాల్ అకాడమీలో మహిళలకు, పురుషులకు వాలిబాల్ కిట్స్, టీషర్ట్స్‌ను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వినోద్ మోదాని మాట్లాడుతూ విశ్వశాంతికి , మానవీయ విలువల పరివ్యాప్తికి దాతృత్వ గుణమే మిన్న అనే సంకల్పంతో ఈసంస్థ పనిచేస్తుందన్నారు. ఈఏడాది మే 11 నుండి 17 వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆర్ట్ ఆఫ్ గివిం గ్ వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సేవా చేయటంతో పాటు స్వీకరించటం పంచుకోవటం లో ఏంతో సంతోషాన్ని నిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి మెదక్ జిల్లాతో పాటు వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, నల్గొండ తదితర జిల్లాల్లో ఈవేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. సిద్దిపేటలో ఆర్ట్ఆఫ్ గివింగ్ కార్యక్రమాలు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. యువతలో క్రీడస్పూర్తి, నాయకత్వ లక్షణాలను పెంపోందించటమే లక్ష్యంగా విద్యార్థులకు, యువతకు వాలీబాల్ కిట్స్‌ను పంపిణీ చేసినట్లు తెలిపారు. బాల్యంలో తాను అనుభవించిన పేదరికం మరోవ్వరు అనుభవించవద్దని ఉద్దేశ్యంతో అచ్యుత సామంత కళింగ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ ప్రెన్సెస్ ద్వారా 40 వేల మంది గిరిజన విద్యార్థులకు కెజి నుండి పిజివరకు ఉచిత విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ఇచ్చే చేయి ఎప్పుడు పైన ఉన్న ఇచ్చే హృదయం మాత్రం స్వీకరించే హృదయంతో ఎల్లప్పుడు సమానం గానే ఉంటుందని సందేవాన్ని ఈ వేడుకలు చాటిచెప్పాయన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ట్ఆఫ్‌గివింగ్ ప్రతినిధులు వీరబత్తిని సత్యనారాయణ, ఆకుల పాండురంగం, పొద్దుటూరి సిద్దులు, బిఎల్ శ్రీనివాస్. రాజబహదూర్‌రెడ్డి, నాయిని సంజీవరెడ్డి, గ్యాదరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** నిద్రలోనే ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన జగదేవ్‌పూర్ మండల పరిధిలోని కొండపోచమ్మ ఆలయం వద్ద సోమవారం వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు, మృతుని కుటుంబ సభ్యులు అందించిన వివరాల ప్రకారం కొమురవెల్లి మండలం పోసాన్ పల్లి గ్రామానికి చెందిన వంగలి నర్సయ్య(70) గత ఇరవై సంవత్సరాలుగా తన కుటుంబంతో కలిసి కొండపోచమ్మ దేవాలయం వద్ద హోటల్ నిర్వహిస్తు జీవనం గడుపుతున్నాడు. నర్సయ్య పెద్ద కుమారుడు వంగలి కిషన్(36)ఆరోగ్య సమస్యలతో బాధపడుతుండే వాడు. మూడు సంవత్సరాల క్రితం అతని భార్య లావణ్య అనారోగ్యంతో మృతి చెందింది. అతనికి ఇద్దరు చిన్నారులు ఉన్నారు. ఈ క్రమంలో మధ్యానికి బానిసై ఎలాంటి పనులు చేయకుండానే తిరుగుతున్నట్లు వారు తెపిపారు. ఈ క్రమంలో మృతుని కుటుంబ సభ్యులు ఆదివారం వైద్య పరీక్షల నిమిత్తం సిద్దిపేటకు వెళ్లి మధ్యాహ్నం తిరిగి ఇంటికి రాగ కిషన్ ఇంట్లో నిద్రిస్తున్నట్లు తెలిపారు. రాత్రి అతని తల్లి నర్సవ్వ నిద్ర లేపేందుకు పయత్నించగా ఎంతకి లేవకపోవడంతో అప్పటికే ఆతడు మృతి చెందినట్లుగా గమనించారు. దీంతోమృతుని కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించగా సోమవారం కేసు నమోదు చేసుకోని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కలెక్టర్ కాళ్లు పట్టుకుని మహిళ వేడుకోలు



**ప్రజాపక్షం/సిద్దిపేట:** సిద్దిపేట కలెక్టరేట్ ప్రజావాణిలో హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది. అక్కన్నపేట మండలం దాసు తండాకు చెందిన గుంగులోతు బుజ్జి కుటుంబ పెద్ద వడదెబ్బతో మృతి చెందడంతో తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ హైమావతి కాళ్లు పట్టుకుని కన్నీరు పెట్టుకున్నారు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం...ఆమె భర్త గుగులోతు రంగా సుతారి మేస్త్రీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించే వాడు. ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బ తగిలి ఏప్రిల్ 26న మృతి చెందాడు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో తమకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై వెంటనే స్పందించిన కలెక్టర్ సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లేబర్ అధికారి మాట్లాడుతూ..దరఖాస్తు అందిన వెంటనే పరిహారం మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ప్రజా సమస్యలపై సత్వర పరిష్కారం సారించాలి

### జిల్లా ఆదనపు కలెక్టర్ సంగీత

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే దిశగా అధికారులు దృష్టి సారించాలని జిల్లా ఆదనపు కలెక్టర్ సంగీత అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలోలో వచ్చిన ప్రతి పిర్యాదును బాధ్యతగా స్వీకరించి నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ గ్రీవెన్‌లో హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతులను స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల వివరాలను తెలుసుకొని పరిష్కారం అయ్యేందుకు శాఖల అధికారులకు ఆదేశించారు. జిల్లాలో డివిజన్ వారిగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంఅల్లో మొత్తంగా 80 ఫిర్యాలులు అందినట్లు అధికారులు తెలిపారు. అందులో కలక్టరేట్ 38, సంగారెడ్డి డివిజన్ 12, అందోల్ డివిజన్ 3, నారాయణఖేడ్ 19, జహీరాబాద్ 8 పిర్యాదులు అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదికారులు, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనగణయను వేగవంతం చేయాలి

### తహసీల్దార్ నిర్మల

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ :** ప్రభుత్వం చేపట్టిన జనగణనను వేగవంతం చేయాలని జగదేవ్‌పూర్ తహసిల్దార్ నిర్మల పేర్కొన్నారు. మండలంలోని వెంకటాపూర్(బిజి) గ్రామంలో కొనసాగుతున్న జనగణనను ఆమె సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జనగణన జరుగుతున్న తీరును ఎన్యూమరేటర్లను అడిగి తెలుసుకున్నారు. ఇల్లు లేని వారికి నంబర్లు ఎలా కేటాయిస్తున్నారని, ఇల్లు పైకప్పు లేని వారికి తాళం వేసి ఉన్న ఇల్లు , సెల్ పోన్ లేని వారి వివరాలు ఎలా సేకరిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అలాగే హౌస్ లిస్టింగ్ బ్లాక్‌ను ఆమే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ అఫీసర్ సంగీత, సూపర్‌వైజర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎన్యూమరేటర్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టంతో చదివితేనే విజయం సాధ్యం

**ప్రజాపక్షం/సిద్దిపేట:** విద్యార్థులు చదువులను ఇష్టంతో చదివితేనే విజయం సాధ్యమని శ్రీ చైతన్య (శ్రీ చక్ర) ప్రిన్సిపాల్ పద్మ అన్నారు. సోమవారం సిద్దిపేటలోని శ్రీ చక్ర ఐపిఎల్ బ్రాంచ్ లో ఇటీవల విడుదల చేసినటిజీ ఐఈపీసీఇటీ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానించారు. పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు 32మంది కి ఉత్తమ ర్యాంకులు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పద్మ మాట్లాడుతూ...చదువులను కష్టంగా కాకుండా ఇష్టంతో నేర్చుకుంటేనే విద్యార్థులు ఉన్నత విజయాలు సాధించగలరని పేర్కొన్నారు. డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం మధుసూధన్, అనిల్, బాలకృష్ణ, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# కిట్టి పార్టీలకు కరెంట్ కట్..కాగితాలే ఏసిలు!



**ప్రజాపక్షం/నెక్కొండః** వారాంత వచ్చిందంటే చాలు... ఇంటి పనుల నుండి కాస్త రిలాక్స్ కావాలని మహిళలు కిట్టీ పార్టీల పేరుతో రెస్టారెంట్లలో కలుసుకోవడం ఇప్పుడు సా ధారణమైంది, కానీ ఈ వారం ఓ రెస్టారెంట్‌కు ఆనందం గా వెళ్ళిన మహిళలకు మాత్రం కిట్టీ పార్టీ కాస్త క ష్టాల పా ర్టీగా మారింది. సాయంత్రం ఏడు గంటలకు అం దంగా రెడీ అయ్యి, నవ్వులు పూయిస్తూ, సెల్ఫీలు దిగుతూ రెస్టా రెంట్‌లో అడుగు పెట్టగానే..కొద్ది సమయంలో విద్యుత్ దేవత వారికి షాక్ ఇచ్చింది. ఒక్కసారిగా కరెంట్ మా యమై, ఫ్యాన్లు ఆగిపోయాయి. ఏసిలు మూగబోయాయి. మొదటి ఇంకో ఐదు నిముషాల్లో వస్తుందని ఆశగా ఎదురుచూసిన మహిళలు..ఎంత సమయం గడిచినా కరెంట్ రాకపోవడంతో అసలు కిట్టీ పార్టీ కన్నా గాలి కోసం పోరాటం ప్రారంభించారు. చివరకు పరిస్థితి ఎలా మారిందంటే.. చేతిలో ఉన్న మెనూ కార్డులు, టిష్యూ బాక్సులు, పిల్లల హో ంవర్క్ పేపర్లు కూడా ఫ్యాన్లుగా మారిపోయాయి. ఒకరు ఇంకొకరికి కాగితాలతో విసరకుంటూ, ఇదే నిజమైన ఎయిర్ కండిషనర్ అంటూ నవ్వులు పూయించారు. కొం దరు అయితే కిట్టీ పార్టీకి వచ్చినా కరెంట్ బిల్లు కట్టని అనుభవం ఇదే మొదటి సారి అంటూ చమత్కరించారు. ఇంకా కొందరు మహిళలు సరదాగా, ఫోటోలు తీయడానికి లైట్లు లేవు..కానీ చెమటలు మాత్రం ఫుల్ హెచ్‌డిలో వస్తున్నాయ ని నవ్వులు పంచుకున్నారు. మరొకరు ఈ రోజు స్పెషల్ ఐ టర్ ఏమిటి? అని అడుగగా పక్కనే ఉన్న స్నేహితురాలు వే డివేడిగా చెమటలు! అని సమాధానం చెప్పడంతో అక్కడ ఒక్కసారిగా నవ్వుల వర్షం కురిసింది. గంత తర్వాత కరెం ట్ రావడంతో అందరూ చప్పట్లు కొట్టినా..అప్పటికే పార్టీ కంటే అనుభవమే ప్రధాన చర్చగా మారింది. కిట్టీ పార్టీకి వెళ్ళి కాగితాలతో గాలి చేసుకున్న రోజున జీవితంలో మర్చిపోలేమంటు మహిళలు నవ్వుకుంటూ వెళ్లిపోయారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/సారంగాపూర్‌:** సారంగాపూర్ మండలం పోతారం గ్రామ గణేష్ పల్లికి చెందిన దావెల్లి లక్ష్మి కారు ప్రమాదంలో మృతి చెందగా, విషయం తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వారి వెంట సర్పంచులు జ్యోతి శ్రీనివాస్, మాధవి బాపిరాజు తదితరులు ఉన్నారు.

## రక్తహీనత, డయాబెటిస్‌పై అవగాహన



**ప్రజాపక్షం/రాయికల్:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పట్టణ కేంద్రంలోని బస్తీ దవాఖానలో సోమవారం కిషోర బాలికలకు రక్తహీనత (అనీమియా), డయాబెటిస్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌బీఎస్‌కే ఎంఓ డా. కస్తూరి రేవతి మాట్లాడుతూ కిషోర బాలికలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. రక్తహీనత, షుగర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించి అవసరమైన మందులను అందిస్తున్నట్లు తెలిపారు. రక్తహీనత తీవ్రంగా ఉన్న బాలికలను మెరుగైన చికిత్స కోసం ఉన్నత వైద్య కేంద్రాలకు తరలిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బస్తీ దవాఖాన వైద్యుడు డా. సబీర్ మొహమ్మద్, హెల్త్ సూపర్వైజర్ ఉమారాణి, మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, స్టాఫ్ నర్స్ వసంత, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మెప్మా ఆర్పీలు, కిషోర బాలికలు, మహిళలు పాల్గొన్నారు.

## మెడికల్ షాపుల బంద్‌కు సహకరించాలి

**ప్రజాపక్షం/రాయికల్ :** ఆన్లైన్లో ద్వారా మందుల విక్రయాలను నియంత్రించాలని, కార్పొరేట్ సంస్థల అధిక డిస్కౌంట్ విధానాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న తలపెట్టిన మెడికల్ షాపుల బంద్ ను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం రాయికల్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో నాగార్జున, ఎస్ఐ సుదీర్ రావులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గరిపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎవరైనా మందులు కావలసిన వారు ఒకరోజు ముందే కొనుగోలు చేసుకోవాలని కోరారు. బంద్ కు ప్రతి మెడికల్ అసోసియేషన్ సభ్యులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సిరిపురం గణేష్,సభ్యులు గడ్డల శ్రీనివాస్, రంజిత్,నాగమల్ల శ్రీకర్,హనుమంతు,తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులను గుర్తించి సంక్షేమ పథకాలు,పెన్షన్లు అందించాలి



**ప్రజాపక్షం/కరీంనగర్ః** సమాజంలోని అన్ని రంగాలలో ఉన్న కళాకారులను గుర్తించి వారికి ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను అందించడంతో పాటు వారందరినీ ఆదుకొనుటకు పెన్షన్లు ఇవ్వాలని తెలంగాణ ప్రజానాట్యమండలి కరీంనగర్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి వరుకోలు సదానందం,దుడ్డేల సమ్మయ్య కోరారు. సోమవారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర 4వ మహసభల వాల్ పోస్టర్స్ ను సదానందం,సమ్మయ్య తో పాటు కళాకారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సదానందం, సమ్మయ్య మాట్లాడుతూ ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవమైన మే 25వ తేదీని పురస్కరించుకొని తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర 4వ మహాసభలు మే 25,26వ తేదీలలో రెండు రోజుల పాటు హైదారాబాద్ లో జరిగనున్నాయని ఆ మహాసభలను విజయవంతం చేయడానికి జిల్లా నుండి పెద్దఎత్తున కళాకారులు తరలి రావాలని పిలుపునిచ్చారు.జిల్లాలో అనేక మంది కళాకారులు ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,జానపద,యక్షగాన,బుర్ర కథ,ఒగ్గు కథ, వీధి బాగోత కళారుల బ్రతుకులు చాలా దుర్భరంగా ఉన్నాయని ప్రభుత్వం వారిని గుర్తించాలని కళాకారులకు గుర్తింపు కార్డులు, పెన్షన్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇవ్వాలని సదానందం, సమ్మయ్య ప్రభుత్వాన్ని కోరారు. వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్య మండలి జిల్లా ఉపాధ్యక్షురాలు కెంసారం కోమల, సహాయ కార్యదర్శులు జక్కి మంజుల, గుర్రం సదానందం, రాజమౌళి, దుడ్డేల రవి, సముద్రాల వెంకన్న పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభలను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/కరీంనగర్ః** మే 19వ తేదీన దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభలను జయప్రదం చేయాలని ఆల్ ఇండియా అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకర సంపత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించిన మహోన్నత నేత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపిన మహనీయుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య, మొట్టమొదట దేశంలోనే వ్యవసాయ కార్మిక సంఘాన్ని నిర్మాణం చేసి కష్టజీవులు అందర్నీ సంఘం ద్వారా ఏకతాటి పైకి తీసుకొచ్చి వర్గ పోరాటాన్ని నిర్మించిన నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య అని అన్నారు. ఆయన నిర్మించిన సంఘమే మన వ్యవసాయ కార్మిక సంఘం అని రానున్న కాలంలో ఈ దేశంలో సమ సమాజం కోసం వర్గ రహిత సమాజాన్ని నిర్మించేందుకు వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలుగా వర్గ ఉద్యమాల్ని నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. సుందరయ్య వర్ధంతి సందర్భంగా ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనుల దగ్గర, మండల కేంద్రాలలో తప్పకుండా శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించి అనంతరం వర్ధంతి సభ జరపాలని, ఆయన స్ఫూర్తిని స్మరించుకుంటూ సంఘాన్ని మరింత విస్తరించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## బూరుగుపల్లి గ్రామంలో నిత్య జనగణమన



**ప్రజాపక్షం/గంగాధరః** గంగాధర మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎస్ఐ వంశీకృష్ణ ఆధ్వర్యంలో నిత్య జనగణమన , నిత్య రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, యువకులు, పెద్దలు పాల్గొన్నారు. దేశభక్తి భావాన్ని పెంపొందించడం, ప్రజల్లో సామాజిక బాధ్యతను పెంచడం లక్ష్యంగా ప్రతి రోజు జనగణమన, రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్సై వంశీ కృష్ణ తెలిపారు. అనంతరం గ్రామస్తులతో కలిసి రోడ్డు భద్రతపై ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా ప్రయాణించడం వంటి చర్యలు ప్రమాదాలకు దారి తీస్తాయని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. ఈ సంధర్భంగా ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రజల సహకారంతోనే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని అన్నారు. యువత సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి గ్రామంలో అవగాహన కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. గ్రామస్తులు కార్యక్రమాన్ని అభినందిస్తూ రోడ్డు భద్రత నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దూలం కళ్యాణ్, ఉపసర్పంచ్ అన్నల్ దాస్ తిరుపతి, వార్డు సభ్యులు, యువకులు, మహిళలు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య శిబిరాన్ని కిశోర బాలికలు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/ధర్మపురి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ధర్మపురి మున్సిపల్ పరిధిలోని నక్కలపేట ఇందిరమ్మ కాలనీ బస్తీ దవాఖానలో ఆరు రోజుల పాటు నిర్వహిస్తున్న కిషోర్ బాలికల ఆరోగ్య శిభిరాన్ని సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి ప్రారంభించారు.11 నుండి 18 ఏళ్ల వయస్సు గల బాలికల ఆరోగ్య పరిరక్షణ, అవగాహన కొరకై నిర్వహిస్తున్న ఈ శిబిరంలో పలు ఆరోగ్య పరీక్షలు జరుపనున్నారు. ముఖ్యంగా రక్తహీనత, మధుమేహం, బీఎంఐ పరీక్షలతో పాటు మెన్స్ట్రువల్ హైజిన్ పై అవగాహన నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ నాగలక్ష్మి మాట్లాడుతూ.. బాలికల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని ఇలాంటి శిబిరాలు వారి ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి సరైన వైద్య సలహాలు పొందేందుకు దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వీరవేణి నాగలక్ష్మి ,నేరేళ్ల వైద్యాధికారి శివకుమారి,ఆర్బి ఎస్కె మెడికల్ ఆఫీసర్ వెంకటేష్, ఆశావర్కర్లు,సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన

**ప్రజాపక్షం/గొల్లపల్లి:** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఇబ్రహీం నగర్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతుల ప్రయోజనార్థం చేపట్టిన "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం నిర్వహించారు.వ్యవసాయ శాస్త్రవేత్త భవ్య , వ్యవసాయ అధికారి కరుణ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు . ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రైతులకు సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ..సాగులో అధిక దిగుబడులు సాధించాలంటే రైతులు సమతుల్య ఎరువుల వినియోగంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు . రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగం వల్ల నేల సారవంతత తగ్గిపోవడంతో పాటు మానవ ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావాలు ఉంటాయని తెలిపారు. భూమి ఆరోగ్యం కాపాడడంతో పాటు నాణ్యమైన విషరహిత ఆహార ఉత్పత్తుల కోసం రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లాలని సూచించారు. జీవ ఎరువులు, జీవ నియంత్రణ పద్ధతులు, పంటల మార్పిడి, సేంద్రియ ద్రావణాల వినియోగం వంటి పద్ధతులను అనుసరించడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందవచ్చని రైతులకు వివరించారు.యూరియాను విపరీతంగా వాడటం వల్ల నేల ఆరోగ్యం దెబ్బ తింటుందని దానిని తగ్గించి సమతుల్య ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. విశ్వవిద్యాలయం సిఫారసు విడుదల చేసిన మెరుగైన వరి రకాల సాగు పోషకాల నిర్వహణ పద్ధతులను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త భవ్య, టీచింగ్ అసోసియేట్ అష్ఫాక్, ఎంఏవో కరుణ ,ఏఈవో ఫిర్దోస్,గ్రామ సర్పంచ్ శోభన్ గౌడ్, ఉప సర్పంచ్ రాజేందర్ రెడ్డి,ఏఎంసీ వైస్ చైర్మన్ రాజ్ రెడ్డి ,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## వర్తక సంఘం అధ్యక్షుడిగా గంప వెంకటరమణ

**ప్రజాపక్షం/పెగడపల్లి:** పెగడపల్లి మండల కేంద్రంలో వర్తక సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షునిగా గంప వెంకటరమణ వరుసగా ఆరవసారి ఏకగ్రీవంగా ఎన్నికై రికార్డు సృష్టించారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా కొత్తపల్లి భాస్కర్, కోశాధికారిగా మాసూరి పార్ధసారధి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గంప వెంకటరమణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఆరోసారి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు వర్తక సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో వర్తక సంఘం అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, వ్యాపారుల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. వర్తక సంఘాన్ని మరింత బలోపేతం చేసి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వర్తక సంఘం సభ్యులు మనోహర్, సుదర్శన్, మునీందర్, రవి, రాజేశం, అంజయ్య,వెంకటేశం,తిరుపతి,శ్రీనివాస్, రాజశేఖర్, సుదర్శన్,తిరుపతి, రాజేశం,మల్లేషం, కొమురయ్య, శంకర్, అంజయ్య, ఎల్లయ్య తదితర వ్యాపారులు మరియు సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.